TIMES OF VARTHA (22-12-2024)MAD_times of varha main (13-2).qxd 12/22/2024 5:35 AM Page 1

# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ ఆదివారం, 22 - డిసెంబర్ - 2024 సంపుటి : 16 సంచిక : 137 పేజీలు 07 వెల : 6/-



## రాజీనామాకు సిద్ధం

- అందరికీ రైతు భరోసా ఇవ్వాల్సిందే..
- కోతలు పెట్టి భూమితో ఉన్న అనుబంధాన్ని తుంచేస్తారా?

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

వంద శాతం రుణమాఫీ జరిగినట్టు నిరూపిస్తే స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా చేసి వెంటనే తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని కేటీఆర్ ప్రభుత్వానికి కేటీఆర్ సవాల్ విసిరారు. రుణమాఫీ కోసం రూ. 49,500 కోట్లు చెప్పి చివరకు రూ. 26వేల కోట్లకు పరిమితం చేశారని ఎద్దేవా చేశారు. రుణమాఫీ చేయకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌలు రైతుకు, భూయజమానికి రైతుబంధు ఇస్తామన్నారు. తప్పకుండా ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. రైతుభరోసాకు బడ్జెట్‌లో రూ.15 వేల కోట్లు కేటాయించారనీ, 70 లక్షల మంది రైతన్నలకు రూ. 23 వేల కోట్లు కావాలని గుర్తు చేశారు. రైతుబంధు కోతలకు సిద్దపడ్డ తర్వాతనే కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేశారని ఆరోపించారు. మంత్రివర్గ ఉపసంఘం వేసి టైంపాస్ చేస్తున్నారని విమర్శించారు. వానకాలం రైతుబంధు ఎగ్గొట్టినట్టే యాసంగికి కూడా ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొండారెడ్డిపల్లి, కొడంగల్, సిరిసిల్ల పోదామా? ఏ ఒక్క ఊర్లో అయినా 100 శాతం రుణమాఫీ జరిగినట్టు నిరూపించాలని సవాల్ విసిరారు. రాష్ట్ర ప్రభుత్వ విధానం చూస్తుంటే రైతు భరోసాకు కోతలు పెట్టే సూచనలు కనిపిస్తున్నాయని మాజీ మంత్రి కేటీఆర్ అనుమానం వ్యక్తం చేశారు. సాగు విస్తీర్ణం, పంటల ఉత్పత్తిని పెంచేందుకు అందరికీ రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ సూచించారు.

మిగతా 7లో..

### రాళ్లు, గుట్టలకూ

## రైతుభరోసా ఇద్దామా?

- పదేండ్ల పాలనపై సిగ్గు పడండి
- రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు
- మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు
- ప్రతిపక్షనేత అసెంబ్లీకి వస్తే.. కడిగేద్దామనే ఉన్నాం
- 80వేల పుస్తకాలు చదివిన మేధస్సుతో 'కూలేశ్వరం' కట్టారు
- రాళ్లు, గుట్టలకూ రైతుభరోసా ఇద్దామా?
- రూ.22వేల కోట్లను ఇలాగే అనర్హులకు కట్టబెట్టారు
- అసెంబ్లీలో బీఆర్ఎస్‌పై సీఎం రేవంత్‌రెడ్డి ఫైర్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

పదేండ్ల బీఆర్ఎస్ పాలనపై ఆపార్టీ నేతలు సిగ్గుపడాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి ఫైర్ అయ్యారు. తొమ్మిదిన్నరేండ్ల ఆపార్టీ పాలన దోపిడీలు, దౌర్జన్యాలు, నిర్బంధాలతోనే సాగిందని విమర్శించారు. 80వేల పుస్తకాలు చదివిన అపర మేధావి, ప్రతిపక్షనేత అసెంబ్లీకి వచ్చి, తన జ్ఞానాన్ని ఎందుకు తెలంగాణ ప్రజలకు పంచట్లేదని ప్రశ్నించారు. ఆ పుస్తకాలు చదివి, లక్షల కోట్లు ఖర్చు చేసి 'కూలేశ్వరం' కట్టారని ఎద్దేవా చేశారు. పదేండ్లలో రాష్ట్రంలోని అన్ని వనరుల్ని దోపిడీ చేశారనీ, మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని ఇష్టం వచ్చినట్టు నిర్ణయాలు తీసుకొని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు. ఇలాంటి అర్థిక నేరగాళ్లను ఉరి తీసినా తప్పులేదనీ, దుబారు వంటి దేశాల్లో వాళ్లను బహిరంగంగానే ఉరి తీస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం అసెంబ్లీలో రైతు భరోసాపై స్వల్ప వ్యవధి చర్చ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ఏకబిగిన దాదాపు గంటన్నరపాటు ప్రసంగించారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనపై నిప్పులు చెరిగారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు సహా ఎవర్నీ వదల్లేదు. అధికారంలో ఉన్నప్పుడు వారు తప్పుడు నిర్ణయాలు తీసుకున్నారనీ, రిజర్వుబ్యాంకు సహా ఆర్థిక సంస్థలన్నింటినీ మోసం చేసి, వేలకోట్లు దోచుకున్నారంటూ ఆయా గణాంకాలతో సహా వివరించారు. ఆ సమయంలో సభలోనే ఉన్న కేటీఆర్, హరీశ్‌రావు సహా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలందరూ ఎదురుదాడి చేసేందుకు ప్రయత్నించగా, స్పీకర్ అనుమతించలేదు. ఓ దశలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కే తారకరామారావు 'ఈ కామెడీ షో ఏంటి అధ్యక్షా' అనడం వినిపించింది. ప్రతిపక్షనేత కేసీఆర్ అసెంబ్లీకి వస్తే, ఆయన చేసిన అరాచకాలన్నింటినీ చెప్పి, కడిగి పారేయాలని ఏడాదిగా ఎదురు చూస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. సభకు వస్తే, చేసిన తప్పులకు సమాధానాలు ఎక్కడ చెప్పాల్సి వస్తుందో అని ఆయన ముఖం చాటేస్తున్నారని విమర్శించారు.

### రైతు భరోసాపై అనుమానాలొద్దు

రైతు భరోసాపై రాష్ట్ర రైతాంగం ఎలాంటి అనుమానాలు పెట్టుకోవాల్సిన అవసరం లేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అయితే గత పాలకులు ఇచ్చినట్టు రాళ్లు, గుట్టలు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు రైతు భరోసా ఇవ్వాలో వద్దో సూచించాలని ప్రతిపక్ష పార్టీలను కోరారు. దీనిపై ప్రధాన ప్రతిపక్షం సలహాలు తీసుకుని విధివిధానాలు రూపొందించి, ముందుకు తీసుకెళ్లాలని భావిస్తున్నామనీ,

మిగతా 7లో..



## థియేటర్ వద్ద రోడ్ షో చేయలేదు

**పోలీసుల అనుమతితోనే వెళ్లా.. తొక్కిసలాటలో ఎవరి వైఫల్యమూ లేదు**

**మీడియా సమావేశంలో అల్లు అర్జున్**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సంధ్య థియేటర్ ఘటన అనుకోకుండా జరిగిందని, ఈ ఘటన జరగడం దురదృష్టకరమని ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ విచారం వ్యక్తం చేశారు. "ఇది ఒక ప్రమాదం, ఎవరూ కావాలని చేసింది కాదు. ఇందులో ఎవరి తప్పూ లేదు. థియేటర్ నాకు గుడిలాంటిది. అక్కడ ప్రమాదం జరగడం నిజంగా బాధగా ఉంది. పుష్ప- 2 సినిమాను ప్రమోట్ చేయడానికి సంధ్య థియేటర్‌కు వెళ్లాము, కానీ అనుకోకుండా తొక్కిసలాట జరిగింది"అని అన్నారు. శనివారం రాత్రి తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అల్లు అర్జున్ మాట్లాడుతూ

మిగతా 7లో..



### భూ భారతి కాదు..

## భూ హారతి..

**ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :


భూమి అనేది ఓ ఎమోషన్ అని, కాంగ్రెస్ ప్రభుత్వం భూముల కోసం తీసుకొచ్చిన భూభారతి చట్టం భూ హారతి అవుతుందని భూభారతి బిల్లుపై ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. శాసన మండలిలో ఎంఎల్‌సి కవిత మాట్లాడుతూ 'బిఆర్ఎస్ ప్రభు త్వంలో ధరణి పోర్టల్ వచ్చిన తర్వాత భూమోసాలు పోయాయి. రైతుకు రక్షణ కవచం ధరణి. అలాంటి ధరణితో ఆటలాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చరిత్ర ఎన్నటికీ క్షమించదు. రాష్ట్ర ప్రజలు, రైతులు వెంటబడి మరీ ధరణిని తిరిగి సాధించుకుంటారని నమ్మకం ఉంది. ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి ఒక తిరోగమన చర్య. ఆ చట్టం కచ్చితంగా భూహారతి అయ్యేటట్లు కనిపిస్తుంది. ఆ భూమాత పోర్టల్ భవిష్యత్తులో భూమేతకే దారి తీస్తుంది. బిఆర్ఎస్ అంటే భూ రక్షణ సమితి అని రైతులు, ప్రజలు భావిస్తున్నారు. భూమి కోసం ప్రాణమిచ్చేది ఒకరు సైనికుడు అయితే, మరొకరు రైతు. ధరణిలో ఏమైనా సమస్యలు కనిపిస్తే వాటిని పరిష్కరించుకొని ముందుకెళ్లాలి. కానీ ఆ వ్యవస్థనే రద్దు చేయడం సరికాదు. ధరణిలో కుట్ర జరిగిందని ప్రభుత్వం చెప్పడం దారుణం. తెలంగాణలో 2.8 కోట్ల ఎకరాల భూమి ఉండగా అందులో 1.5 కోట్ల ఎకరాలు సాగు చేస్తున్నారు. మరో 17.8 లక్షల ఎకరాల భూమి వివాదాల్లో ఉంది. గతంలో కౌలుదారులు కేసులు వేస్తే 20 నుంచి 25 ఏళ్ల పాటు రైతులు కోర్టుల చుట్టు తిరగాల్సి వచ్చేది. కెసిఆర్ రైతుకు మాత్రమే భూమి యాజమాన్య హక్కు ఉండేలా చేశారు. రైతుల భూమికి భద్రత కల్పించింది కెసిఆర్. ధరణి వల్ల భూ సమస్యలు పరిష్కారమయ్యాయి.

మిగతా 7లో..

### జనవరి 1 నాటికి

## రైతు భరోసా విధివిధానాలు

- అందరి సూచనలు తీసుకున్న తర్వాతే ఈ నిర్ణయం
- ఏ ఒక్క రైతును తగ్గించే ఆలోచన లేదు
- అసెంబ్లీలో వ్యవసాయ తుమ్మల నాగేశ్వర్ రావు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సంక్రాంతి నుంచి రైతు భరోసా నిధులు విడుదల చేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. జనవరి ఫస్ట్ నాటికి రైతుబంధు విధివిధానాలు రూపొంది స్తామని వివరించారు. పట్టాదారుల బ్యాంకు ఖాతాలను సేకరించి రైతుబంధు పోర్టల్‌ను అప్‌డేట్ చేస్తున్నామని తెలియజేశారు. రైతు భరోసా విధి విధానాలపై స్వల్పకాలిక చర్చ సందర్భంగా శనివారం శాసనసభలో తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభు త్వం రైతుబంధు పథకం ప్రారంభించిందని, ధరణి పోర్టల్‌లో ఉన్న వివరాల ప్రకారం రైతుబంధు ఇచ్చారని, రైతుబంధు కింద ఇప్పటివరకు రూ.80,453 కోట్లు ఇచ్చిందని స్పష్టం చేశారు. భూమి ఉన్నవారు సాగు చేసినా, చేయకపోయినా రైతుబంధుకు అర్హులయ్యారని తుమ్మల మండిపడ్డారు. సిసిఎల్ఎ నుంచి అందిన భూవిస్తీర్ణంలో మార్పులు చేయడానికి అనుమతి లేదన్నారు. 202324లో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.7625 కోట్లు చెల్లించిందన్నారు. 2018 నుంచి పంటల సర్వే వ్యవసాయ శాఖ బాధ్యతగా మారిందన్నారు. ఎఇఒలు యాప్‌లు సాయంతో పంటల నగదు సర్వే ప్రారంభించారన్నారు. తాము ఇచ్చిన నోట్‌లో రైతు భరోసా పై ఏమీ చెప్పలేదు. గత ప్రభుత్వంలో జరిగిన విధివిధానాలే సభ ముందు ఉంచామని, బిఆర్ఎస్ ఏది చెబితే అది అమలు చేయాలనే ఆలోచన వారికి ఉందన్నారు. ఏ పంటకు ఎంత ఇస్తామనేది ఇంకా నిర్ణయించలేదని, సభలో సభ్యుల సూచనల తర్వాతే నిర్ణయిస్తామని స్పష్టం చేశారు. పత్తి, చెరకుకు ఏం చేయాలనేది సభ్యులు చెబితే చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. రైతుబంధులో కోతలు విధిస్తామని తాము చెప్పలేదని, ప్రజలు, సభ్యుల అభిప్రాయం ప్రకారం విధివిధానాలు నిర్ణయిస్తాంమని వెల్లడించారు. 'రైతు భరోసా'లో ఒక్క రైతును కూడా తగ్గించే ఆలోచన లేదు: కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయబోతోన్న 'రైతు భరోసా' పథకంలో భాగంగా ఏ ఒక్క రైతును తగ్గించే ఆలోచన తమకు లేదని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడించారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
22-12-2024
2

## నాగులవంచలో యోగా దినోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకొని చింతకాని మండలం నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాల యంలో శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. యోగా ప్రాముఖ్యత, యోగా వల్ల కలుగు ప్రయోజ నాల గురించి పాఠశాల కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్ విద్యార్థులకు వివరించారు. ధ్యానం భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మిక జీవన వారసత్వం అన్నారు. ధ్యానం వల్ల విద్యార్థుల్లో ఆలోచనా శక్తి పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులచే యోగ నిర్వహించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు యోగా నిదర్శనం అన్నారు. కార్యక్ర మంలో ప్రిన్సిపల్ చావా అరుణ్ కుమార్, ఉపాధ్యాయులు బోల్లా రేణుక , శ్రీనివాస్ , గోపీచంద్, ప్రశాంతి, పార్వతి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కేతనారెడ్డిని ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన దేవరపల్లి వెంకటప్ప రెడ్డి- భార్గవిల కుమార్తె కేతనారెడ్డి పుష్పాలంకరణ వేడుక కార్యక్రమానికి చింతకాని, ముదిగొండ మండలాల కు చెందిన కాంగ్రెస్ నాయకులు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఇనుకుళ్ళ నాగసూరా రెడ్డి, దేవరపల్లి ప్రవీణ్ రెడ్డి, కిలారు నర్సిరెడ్డి, మందటపు కృష్ణారెడ్డి, ఇనుకుళ్ళ దివాకర్ రెడ్డి, లింగం రాంబాబు, మందటపు సత్యనారాయణ రెడ్డి, మట్ట రవీందర్ రెడ్డి, బాలకోటేశ్వర్ రెడ్డి తాళ్లూరి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## రైతు బీమా పంచనామా

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



నాగులవంచ గ్రామంలో బండారుపల్లి పుల్లమ్మ రైతు బీమా పంచనామ చేస్తున్న వ్యవసాయ విస్తరణఅధికారి కళ్యాణి, అంబటి వెంకటేశ్వరరావు , ఆలస్యం బసవయ్య , ఆలస్యం శంకర్ , యాత్ర రామారావు ఇంకా మిత్రులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించండి

### సీఎం రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



నిజామాబాదు అర్బన్ నియోజకవర్గం అభివృద్ధికి తగిన నిధులు కేటాయించమని ఇటీవల అసెంబ్లీలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడిన విషయం తెలిసిందే. నియోజకవర్గ అభివృద్ధికి రావలిసిన పెండింగ్ నిధులు టియుఎఫ్ఐడిసి ఫండ్ 60 కోట్లు, నియోజకవర్గ అభివృద్ధి ఫండ్ 5 కోట్లు, స్పెషల్ ఫండ్ వంద కోట్లు వెంటనే విడుదల చేయాలని కోరారు. అదేవిధంగా నియోజకవర్గనికి ఇంటిగ్రెటెడ్ స్కూల్ మంజూరు కోసం ముఖ్యమంత్రి ఛాంబర్ లో సీనియర్ శాసనసభ్యుడు మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డితో కలిసి వినతిపత్రం అందజేశారు. అర్బన్ నియోజకవర్గంలో రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ప్రభుత్వ బడులల్లో మౌలిక వసతులు, ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక వసతులు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మరమత్తులు, కొత్త రేషన్ కార్డ్స్ తదితర అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇందూర్ నియోజకవర్గ అభివృద్ధికి పార్టీలకు అతీతంగా అందరిని కలుపుకొని పోవడానికి సిద్ధంగా ఉన్నానని, వివక్ష చూపకుండా అర్బన్ నియోజకవర్గనికి నిధులు వెంటనే విడు దల చేయాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డికి విన్నవించుకున్నట్లు తెలిపారు. దీనికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తూ నియోజకవర్గ అభివృద్ధికి కావలిసిన నిధులు త్వరలో మంజూరు చేస్తామని సుదర్శన్ రెడ్డి సమక్షంలో మాట ఇచ్చినట్టు తెలిపారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న పోచారం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ పట్టణంలోని మీనా గార్డెన్ లోక్రిస్మస్పండగసందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఏర్పాటు చేసిన బాన్సువాడ నియోజక వర్గ స్థాయి క్రిస్మస్ సంబరాలలో పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి రాష్ట్ర అగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి. క్రిస్టియన్ సోదర, సోదరీమణులు క్రీస్తు ప్రభువును ప్రార్థిస్తూ సిఎస్ఐ నుండి మీనా గార్డెన్ వరకు ర్యాలి నిర్వహించారు. మీనా గార్డెన్లో జరిగిన క్రిస్మస్ సంబరాలలో పాల్గొని కేక్ కట్ చేసి క్రిస్టియన్ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసిన పోచారం శ్రీనివాసరెడ్డి .ఈ సంబరాలలో పాల్గొన్న మున్సిపల్ ఛైర్మన్జంగంగంగాధర్ ,నియోజకవర్గ పాస్టర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు,క్రిస్టియన్ సోదర సోదరీమణులు,అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.



## గ్రామ కార్యదర్శికి అభినందనలు..

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



నాగులవంచ గ్రామములో జిల్లా పంచాయతీ అధికారి ఆశ లత ,మండల పంచాయతీ అధికారి పర్వీన్ కైసేర్ ఇందిరమ్మ ఇండ్ల సర్వే ని పరిశీలించి గ్రామ కార్యదర్శి కి ఉన్న పని ఒత్తిడి వలన అదనముగా అంగన్వాడీ టీచర్ చంద్రకళ, మని కంట మరియు ఐకేపీ సీసీ మమత కు అదనపు లాగిన్ల మంజూరు.సర్వేపై క్రింది అధికారులకు పలు సూచనలు చేసినారు.సర్వేను విజయవ ంతంగా నడిపిస్తున్న గ్రామ కార్యదర్శి బి. చిరంజీవిని అధికారులు అభినందించారు.

## అమిత్ షా క్షమాపణలు చెప్పాలి

### గట్టుప్పల్ మండల కాంగ్రెస్ మాజీ సేవాదళ్ అధ్యక్షుడు మహమ్మద్ అబ్బాస్

టైమ్స్ అఫ్ వార్త - మునుగోడు ప్రతినిధి గజం



భారతరత్న రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మీద బిజెపి హెూంమంత్రి అమిత్ షా చేసిన అనుచిత వాక్యాలను ఖండిస్తూ గట్టుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ సేవాదళ్ అధ్యక్షులు మొహమ్మద్ అబ్బాస్ వెంటనే హెూంమంత్రి అమిత్ షా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. నిండు సభలో మహనీయుని కించపరిచి మాట్లాడడం సరికాదన్నారు. హెూంమంత్రి అమీషా తమ మాటలని వెంటనే వెనక్కి తీసుకొని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి క్షమాపణ చెప్పాలని గట్టుప్పల్ మండల కాంగ్రెస్ మాజీ సేవాదళ్ అధ్యక్షుడు మహమ్మద్ అబ్బాస్ డిమాండ్ చేశారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లబాద్ మండలం మైలారం గ్రామానికి చెందినహొశంకర్ గత 15 రోజుల క్రితం విద్యుత్ ఘాతానికి గురై, నిజామాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం మృతి చెందడం పట్ల మైలారంలో విషాద సాయిలు నెలకొన్నాయి. మృతునికి భార్య, పిల్లలు ఉన్నారు.

# కేంద్రమంత్రి అమిత్ షాను మంత్రివర్గం నుండి తొలగించాలి

### కార్పొరేషన్ ఛైర్మన్ కాసుల బాలరాజు...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుంచి తొలగించాలనరాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్కార్పొరేషన్ఛైర్మన్ కాసుల బాలరాజ్ అన్నారు. బాన్సువాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి కార్పొరేషన్ ఛైర్మన్ కాసుల బాలరాజ్ ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలకు రాజ్యాంగంతో దిక్సూచిని ఏర్పాటు చేసి బడుగు బలహీన వర్గాల పేద ప్రజల్లో వెలుగులు నింపిన అంబేద్కర్ పై కేంద్ర మంత్రి పదవిలో ఉన్న అమీత్ షా దళిత వర్గాల మనోభావాలను దెబ్బతీసినందుకు కేంద్ర మంత్రి పదవి నుండి తొలగించడమే కాకుండా బిజెపి పార్టీ నుండి ఆయనను తొలగించాలని డిమాండ్చేశారు. ఈకార్యక్రమములో మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఖలేఖ్ , మున్సిపల్ ఛైర్మెన్ జంగం గంగాధర్ ,ఎజాస్ , అలీమొద్దీన్ బాబా ,షాహబ్ , శ్రవణ్, అజీమ్ ,అఫ్రోజ్ ,రాజు తదితరులు, పాల్గొన్నారు.

## సంగమేశ్వర్ కాలనీలో కొనసాగుతున్న సిసి ర్యాంపింగ్ పనులు..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలోని ఆరు ఏడవ వార్డులు సంగమేశ్వర్ కాలనీలో శనివారం మూడవ రోడ్డులో సిసి ర్యాంపింగ్ పనులుచురుకుగాకొనసాగుతున్నాయి. ఏడవ వార్డు కౌన్సిలర్ ఉప్పరి గారి సరిత నర్సుగొండ ప్రత్యేక పర్యవేక్షణలో పనులు ముమ్మరంగాకొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో సంగమేశ్వర్ కాలనీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫారుక్, కలనీ వాసులు,తదితరులు, పాల్గొన్నారు.

# పెన్షనర్లకు నగదు రహిత వైద్యాన్ని అందించాలి

### ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన పెన్షనర్స్ అసోసియేషన్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఉద్యోగ విరమణ పొందిన పెన్షనర్లకు నగదు రహిత వైద్యాన్ని అన్ని కార్పొరేట్, ప్రైవేటు ఆసుపత్రులలో అనుమతించే విధంగా వైద్య, ఆరోగ్యశాఖ మంత్రితో చర్చించాలని, ఎంప్లాయిస్ హెల్త్ స్కీం పరిధిలోని వెల్నెస్ సెంటర్ను పటిష్ట పరచాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ ఆండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కే. రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఆయన నివాస గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా ఇటీవల నిర్వహించిన పెన్షనర్ డే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు వారు అభినందించారు. ఈ సందర్భంగా ప్రతినిధులు ఎమ్మెల్యేను శాలువతో సన్మానించి జ్ఞాపికను బహుకరించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో జిల్లా అధ్యక్షుడు కే. రామ్మోహన్ రావు, జిల్లా నాయకులు శిర్ప హనుమాన్లు, ఇ.వీ.ఎల్. నారాయణ, హమీద్ ఉద్దీన్, లక్ష్మీనారాయణ, లింగయ్య, శ్రీనివాస్ రావు, రైసుద్దీన్, జీవన్ రావు తదితరులు ఉన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

ఆదివారం,
22-12-2024




# సిపిఐ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

**సిపిఐ పార్టీ నగర కార్యదర్శి వై. ఓమయ్య పిలుపు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




ఈనెల 26న జరుపుకునే సీపీఐ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని నగర కార్యదర్శి వై. ఓమయ్య పిలుపునిచ్చారు. సిపిఐ పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ నగర కార్యదర్శి వై. ఓమయ్య మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26వ తేదీన కాన్పూర్ పట్టణంలో భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని, ఈ దేశంలో ఉన్న పేద బలహీన వర్గాల ప్రజల సమస్యలు పరిష్కరింపబడాలని సమ సమాజ స్థాపన కోసం సిపిఐ పార్టీని ఏర్పాటు చేసి ఈనెల 26తో 100వ సంవత్సరంలో అడుగెడుతున్న సందర్భంగా అంబేద్కర్ కాలనీలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో ఘనంగా జండా ఆవిష్కరణ ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ నగర పరిధిలోని సిపిఐ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో ఎర్ర చొక్కాలు, ధరించి హాజరు కావలసిందిగా కోరుతున్నామన్నారు. సిపిఐ పార్టీ నాయకత్వం ప్రధానంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని నడిపి పది లక్షల ఎకరాల భూమిని పంచడంతో పాటు నిజాం నవాబును ఈ ప్రాంతం నుంచి తరిమి తెలంగాణ ప్రాంతాన్ని భారతదేశంలో విలీనం చేసిన చరిత్ర సిపిఐ కుందన్నారు. ప్రత్యేక తెలంగాణ ఆవిర్భావం కోసం సిపిఐ నాయకత్వాన్ని అవిశ్రాంత పోరాటం చేయడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో నిర్వహించే ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నగర నాయకులు పి. హనుమాన్లు, బి. అనిల్, కండ్లకోయ గంగాధర్, ఇమ్రాన్ అలీ, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి యోగా విజేతలకు మెడల్స్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

సీఎం కప్ పోటీలలో భాగంగా ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి యోగా పోటీలలో గెలుపొందిన విజేతలకు మెడల్స్ బహూకరించారు. ఇటీవల జిల్లా కేంద్రంలోని బాల్ భవన్ లో నిజామాబాద్ జిల్లా యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి జే. ముత్తన్న ఆధ్వర్యంలో స్థానిక పాత కలెక్టరేట్ గ్రౌండ్ మెడల్స్ బహూకరించారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన యోగ సాధకులను రాష్ట్రస్థాయి పోటీలకు పంపనున్నారు. ఈ కార్యక్రమంలో బాధ్యులు రామ్ చందర్, బాల శేఖర్, సంగీత, రఘువీర్, ఉమా తోపాటు సాధకులు ఎమ్. మంజుల, ఇతర సాధకులు పాల్గొన్నారు.

## అకాడమీషియన్ డాక్టర్ కోత్వాల్ తుకారాంను సన్మానించిన బీసీ సంఘం నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



ఎస్ఆర్ఎన్కె ప్రభుత్వ డిగ్రీ, పీజీ, కాలేజీకి స్వయంప్రతిపత్తి అటనమస్ హోదా యుజిసి కల్పించి కళాశాల అకాడమిక్ పర్యవేక్షణకు అకాడమిక్ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని సూచించింది. అందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, మాజీ శాసన సభాపతి, స్థానిక శాసన సభ్యులు, అకాడమీషియన్, విద్యా వేత్త, కెటగిరిలో బిసి అభ్యర్థి డా. తుకారాం, రిటైర్డ్ ప్రొఫెసర్‌కు నామినేట్చేయడంతో శనివారం బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వనం గంగాధర్, సాయిరాం, గడ్డమీది శ్రీనివాస్ గౌడ్, డి. జీవన్, హాజ్ డాక్టర్, సుంకి శ్రీనివాస్, కొండ నారాయణ,బీమ్సింగ్,పాషబాయి తదితరులు పోచారం శ్రీనివాస్రెడ్డికి ధన్యవాదములు తెలియజేస్తూ డా. తుకారాంని ఆర్ అండ్ గెస్టౌస్లో ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా డా. తుకారాం మాట్లాడుతూ పోచారం శ్రీనివాస్ రెడ్డికి, బిసి సంక్షేమ సంఘానికి ధన్యవాదములు తెలిపారు. విద్యార్థులకు, కళాశాలకు అందుబాటులో ఉంటానని, తనపై ఉంచిన భాద్యతలను సక్రమంగా నిర్వహిస్తానని డా.తుకారాం తెలిపారు. ఈకార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే, కలెక్టర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని శనివారం సాయంత్రం బోధన్ శాసన సభ్యులు పి. సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సందర్శించారు. నూతనంగా నిర్మించిన మాతాశిశు ఆరోగ్య కేంద్రం (ఎంసీహెచ్), క్రిటికల్ కేర్ యూనిట్ లతో కూడిన భవన సముదాయాన్ని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ ఈ నెల 22న (ఆదివారం) లాంఛనంగా ప్రారంభోత్సవం చేసిన అనంతరం జీజీహెచ్ లో నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలోని ఆసుపత్రులు, వైద్యారోగ్య శాఖ పనితీరుపై సంబంధిత అధికారులతో సమీక్ష జరుపనున్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జీజీహెచ్ ను ముందస్తుగానే శనివారం సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. సూపరింటెండెంట్ ఛాంబర్ లో ఆయా విభాగాల అధిపతులతో సమావేశమై వివిధ అంశాలపై కూలంకషంగా చర్చించారు. ఒక్కో విభాగం వారీగా రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, డాక్టర్లు, సిబ్బంది ఖాళీలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, ఇంకనూ కొత్తగా సమకూర్చాల్సిన సదుపాయాలు తదితర వాటి గురించి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలను మరింతగా మెరుగుపర్చేందుకు అవసరమైన అన్ని వసతులు సమకూర్చాల్సిందిగా సంబంధిత మంత్రికి నివేదిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. వివిధ వైద్య సేవల కోసం ప్రతిరోజు సగటున 2000 మంది వరకు రోగులు జీజీహెచ్ కు వస్తున్నారని, దీనిని దృష్టిలో పెట్టుకొని అన్ని విభాగాల పనితీరును మెరుగుపర్చేలా అవసరమైన వైద్యులు, సిబ్బందితో పాటు అధునాతన వైద్య పరికరాలు మంజూరు చేయాల్సిందిగా వైద్యారోగ్య శాఖ మంత్రి దృష్టికి తెస్తామని తెలిపారు. ఆసుపత్రిని నిర్మించి సుమారు 14 సంవత్సరాల కాల వ్యవధి అవుతున్నందున నిర్వహణ పరమైన లోపాలను కూడా చక్కదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. జీజీహెచ్ తో పాటు బోధన్, ఆర్మూర్ తదితర ప్రాంతాల్లోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో నెలకొని ఉన్న ఇబ్బందులను అధిగమించి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. కాగా, మంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. వీరి వెంట రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, నుడా చైర్మన్ కేశ వేణు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్ తదితరులు ఉన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం సంఘటిత పోరాటాలకు ప్రజలను సన్నద్ధం చేయాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




ప్రజా సమస్యల పరిష్కారం కోసం సంఘటిత పోరాటాలకు ప్రజలను సన్నద్ధం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు పిలుపునిచ్చారు. సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన పార్టీ సభ్యుల సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు మాట్లాడుతూ కార్మిక వర్గ ప్రజా సమస్యల పరిష్కారం పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నాయని కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నాయని, కాంట్రాక్టర్లకు లాభాలు చేకూర్చే పద్ధతుల్లో ఆలోచిస్తున్నాయని, ఫలితంగా ప్రజా సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉంటుందని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కష్టజీవులను ఐక్య పోరాటాల ద్వారా నిర్వహించాలని, అందుకు సభ్యులు సహకరించాలని ఆయన అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చే పద్ధతుల్లో జెమిలి ఎన్నికల ద్వారా నియంతృత్వంగా పరిపాలనను కొనసాగించడానికి ఆలోచిస్తున్నాయని, అందుకు ప్రజల్లో విద్వేశాలను రెచ్చగొట్టడానికి అంబేద్కర్ ను కించపరిచే పద్ధతుల్లో రాజ్యాంగాన్ని అవమానిస్తూ కేంద్ర హెూం శాఖ మంత్రి అనూష మాట్లాడారని, ప్రభుత్వ వ్యక్తులను పసిగట్టి ప్రజలు హక్కుల కోసం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా మన రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ ఇలా అమలు కోసం ప్రభుత్వం మీద ఒత్తిడి తేవడానికి పోరాటాల్లోకి సమీకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్ రాములు, సిపిఎం నాయకులు సిరిప లింగం, అనసూయమ్మ, కటారి రాములు, నల్లాల నరసయ్య, ఉద్ధవ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## గణితం ద్వారా సృజనాత్మకత వెలికి తీయ వచ్చు..

**హెడ్మాస్టర్ రమేష్...**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





విద్యార్థుల్లో గణితం ద్వారా సృజనాత్మకత వెలికి తీయ వచ్చని హెడ్మాస్టర్ రమేష్ అన్నారు. శనివారం ఎడపల్లి మండలంలోని ఏఆర్పీ క్యాంప్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రభుత్వపాఠశాలలో గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ 137వ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు రమేష్,ఆధ్వర్యంలో విద్యార్థులకు గణితంలో వివిధ రకాల విభాగాల ఫార్ములాలకు చెందిన అం కెలతో కూడిన స్టాల్స్‌ను ప్రదర్శించారు.విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ... ప్రాచీన కాలంలోనే గణితంలో భారతదేశానికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన ఘనత శ్రీనివాసరా మానుజన్ అన్నారు.విద్యార్థుల్లో గణితం అంటే భయం పోగొట్టి ఆసక్తిని పెంపొందించేందుకు గణితంలో ఆటలు,పాటలు,కథల ద్వారా వివరించడం జరిగిందని, ఆటల పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా గణిత ప్రదర్శనలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశాస్థామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సురేందర్, సాయిలు, స్రవంతి, సౌజన్య, సరిత, జయలక్ష్మి, సురేందర్ గౌడ్, భూషణ్,గంగారాం, శివానంద్,రాజేశ్వర్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాద పరిషత్ ఆధ్వర్యంలో ప్రపంచ ధ్యాన దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ప్రపంచ ధ్యాన దినోత్సవ సందర్భంగా న్యాయవాదిద పరిషత్, ఆర్ట్ ఆఫ్ లీవింగ్ ఆధ్వర్యంలో అసోసియేషన్ హాల్లోఘనంగా ధ్యాన దినోత్సవాన్ని జరిపారు. ఈ సందర్భంగా న్యాయవాద పరిషత్ జిల్లా అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయంగా ధ్యాన దినోత్సవం ఐక్యరాజ్య సమితి గుర్తించి ధ్యాన దినోత్సవం నిర్వహించడం అభినందనీయం ధ్యానం చేయడం ద్వారా సమాజంలో పెరుగుతున్న ఒత్తిళ్లు హింస ప్రేమిస్తున్న పరస్పర సంబంధాలను విశ్వాసం వంటి ఎన్నో సమస్యలను ధ్యానం ద్వారా ధ్యానం ద్వారా పరిష్కారాన్ని సూచిస్తుందని నిత్యజీవితంలో ప్రజలందరూ ధ్యానం నిత్యజీవితంలో అలవాటుగా మార్చుకొని ఆ దిశగా ప్రశాంత జీవనం గడుపాలని కోరారు. ఈ కార్యక్రమానికి అతిథిగా వచ్చేసిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధి రాజరాని అగర్వాల్ మాట్లాడుతూ ధ్యానాన్ని ఏ విధంగా చేయాలి ధ్యానం చేస్తే లాభాలు ఏంది అని న్యాయవాదులకు వివరించి వారితో 15 నిమిషాలు ధ్యానాన్ని చేయించి అదేవిధంగా ప్రాణాయం ప్రాముఖ్యత వివరించారు. ప్రస్తుత సమాజంలో న్యాయవాదులు వారి నిజజీవితంలో పని ఒత్తిడి వల్ల డిప్రెషన్, బిపి, షుగర్ ఇలాంటి ఎన్నో వ్యాధులతో బాధపడుతున్నారు. శరీరాన్ని ఏ విధంగా అయితే మనం శుద్ధి పరుస్తాము మన మనసును మన మెదడును శుద్ధి చేసుకునే యంత్రమే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది పరిషత్ జిల్లా అధ్యక్షులు మల్లెపూల జగన్మోహన్ గౌడ్, చీఫ్ లిగలేడు డిఫెన్స్ కౌన్సిల్ రాజ్కుమార్ సుబేదార్, న్యాయవాదులు సుదర్శన్ రెడ్డి, అంకిత పులి జైపాల్, ప్రభాకర్ రెడ్డి, గంగారాం, మధుకర్, శ్రీమన్, సాదుల్ల, ఆశా నారాయణ, చరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 5న సావిత్రిబాయి పూలే అవార్డులు

**ఎంఈఓ శ్రీనివాస్ చేతుల మీదుగా సావిత్రిబాయి పూలే పురస్కారాలు కరపత్రాలు ఆవిష్కరణ**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



జక్రాన్ పల్లి మండల విద్యాశాఖ కార్యాలయంలో బిసిటియు ఆధ్వర్యంలో జనవరి 5న జిల్లా కేంద్రంలో నిర్వహించే సావిత్రి బాయి పూలే పురస్కారాల కరపత్రాలను మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిసిటియు జిల్లా అధ్యక్షుడు మాడవేడి వినోద్ కుమార్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే గొప్ప సంఘసంస్కర్త అని, భారత దేశ చరిత్రలోనే స్త్రీ విద్యను ప్రవేశ పెట్టిన ఘనత ఆమెది అని అన్నారు. జిల్లాలోని మహిళా ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు సావిత్రి బాయి పూలే ఉత్తమ ఉపాధ్యాయిని, ఉత్తమ ఉద్యోగిని పురస్కారాలు 100 మందికి ఇవ్వడం జరుగుతుందని, ఈ కార్యక్రమంకు జిల్లా అధికారులు, ఎంఎల్ఎలు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కంచరి రవికుమార్, మండల అధ్యక్షులు మాణిక్యం గౌడ్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు యు. విజయ్ కుమార్, మహేందర్, రాష్ట్ర అసోసియేటడ్ అధ్యక్షులు మేడిదాల ప్రవీణ్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి నామాల శంకర్, రఘు, రాములు తదితరులున్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల రెగ్యులరైజ్ కోసం యజ్ఞం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని చేపట్టిన దీక్షలో భాగంగా దీక్షా శిబిరంలో యజ్ఞం చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఎన్టీఆర్ చౌరస్తాలో గల ధర్నా చౌక్ లో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నిజామాబాద్ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె 15వ రోజుకు చేరింది. ఈ సమ్మెలో భాగంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా యజ్ఞ హెూమం నిర్వహించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వీరి సమస్యలను పరిష్కరించే సంకల్ప బలం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తమ సమస్యల పరిష్కారం కోసం ఆయన దృష్టి సమగ్ర శిక్ష ఉద్యోగుల వైపు మళ్లింపు చేయాలని కోరుతూ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు రాజు, భూపెందర్ మాట్లాడుతూ తమ న్యాయపరమైన డిమాండ్ల సాధన కొరకు 15 రోజులుగా నిరసనలు, సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవట్లేదని, ఇకనైనా తమ న్యాయపరమైన డిమాండ్ రెగ్యులరైజేషన్ సత్వరమే చేయాలని కోరారు. 20 సంవత్సరాలుగా విద్యాశాఖలో భాగమైన సమగ్ర శిక్షలో అతి తక్కువ వేతనాలతో వెట్టి చాకిరీ చేస్తూ విద్యాశాఖను సర్వతోముకాభివృద్ధికి తీసుకెళ్తూ కష్టపడుతున్న కనిస వేతనాలు లేక వీరి కుటుంబాలు ఆపసోపాలు పడుతున్నారనీ, సమస్య పరిష్కారం కోసం ఒక 15 రోజులుగా సమ్మె చేస్తున్నా పట్టించుకోకుండా ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలపై పరిష్కారం చూపుతామని చెప్తూ సాత్సారం చేస్తూ సమగ్ర శిక్షా ఉద్యోగులను నిర్లక్ష్యం చేస్తున్నారని తెలియజేస్తూ ఈ దీక్షలకు సంఘీభావం తెలుపడానికి బిజెపి రాష్ట్ర నాయకుడు ఎండల లక్ష్మీనారాయణ, స్వామి యాదవ్, ప్రసాద్ పటేల్, కేజీబీవీ పాఠశాలల పిల్లల తల్లిదండ్రులు, గంగా ప్రసాద్, కిషన్, ఏఐఎస్ఎఫ్ నాయకులు రఘురామ్ నాయక్, సుమన్, మహిపాల్, సాయి కుమార్, కుషాల్, నవీన్, కృష్ణ, లక్ష్మణ్, రఘు, సమగ్ర శిక్ష ఉద్యోగులకు సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్, మహిళా అధ్యక్షురాలు గంగామణి, మహిళా కార్యదర్శి స్వప్న, నాయకులు ప్రకాష్, అఫ్సర్, రవి కిరణ్, జాన్, సత్యపాల్ గంగాధర్, ప్రభు, రమేష్, రాణి, సుప్రజా, పద్మ తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (22-12-2024)MAD_times of varha main (13-2).qxd 12/22/2024 5:36 AM Page 4



టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
22-12-2024



# విజయవంతంగా పూర్తయిన సిఎస్ఐ క్రిస్మస్ క్యారల్స్

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



స్థానిక సీఎస్ఐ చర్చ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ క్యారల్స్ విజయవంతంగా పూర్తయ్యాయి. చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా మెదక్ అధ్యక్ష మండల ప్రణాళికనుసరిస్తూ స్థానిక గురువు ప్రెస్ బీటర్ ఇన్చార్జ్ రెవరెండ్ సి. హెచ్. జార్జ్ నేతృత్వంలో డిసెంబర్ ఒకటి నుంచి ఈ క్రిస్మస్ క్యారల్స్ ప్రారంభించారు. ఈ నేపథ్యంలో ప్రతిరోజు రాత్రి 9 గంటల నుంచి తెల్లవారు జాము వరకు సిఎస్ఐ చర్చ్ కు సంబంధించిన సంఘ సభ్యుల గృహాలను దర్శించి క్రిస్మస్ సందేశాన్ని తెలియజేశారు. ఇందులో భాగంగా సంగీత వాయిద్యాలతో క్రిస్మస్ క్యారల్స్ ను ఆల పించి సంఘ సభ్యులైన కుటుంబాలకు క్రిస్మస్ పండుగతోపాటు నూతన సంవత్సర శుభాకాంక్షలు అందజేశారు. ఇందులో భాగంగా నిజామాబాద్ పాస్టరేట్ కమిటీ నిర్ణయించిన 12 గ్రూపులు ఒకటై రోజువారీగా ఆయా ప్రాంతాలను విభజించుకుని సుమారు 600లకు పైగా సంఘ సభ్యుల గృహాలను దర్శించారు. ముందుగా నిర్ణయించిన ప్రణాళిక ప్రకారం శనివారం ఉదయం తెల్లవారుజామున గృహాలన్నింటినీ క్యారల్స్ నిర్వహించి పూర్తి చేశారు. ఈ క్యారల్స్ విజయవంతానికి సహకరించిన కుటుంబాలకు, క్యారల్స్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి నిజామాబాద్ సిఎస్ఐ పాస్టరేట్ తరపున కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక చర్చ్ ఫాదర్ రెవరెండ్ సిహెచ్ జార్జ్, సహాయక గురువులు బి. ప్రకాష్, ఎం. కృపాకర్, కమిటీ సభ్యులు జయప్రసాద్, వినోద్ ప్రశాంత్ కుమార్, ప్రసన్నకుమార్ బాబ్జి, సి. ఎస్. జాన్సన్, జయనంద్ ప్రీస్లీ, ఐజయ్య ప్రదీప్, మైఖేల్, ఫ్రాన్సిస్ స్వరూప్, రంజిత్ పాల్, ప్రణయ్ సోనా, జూడా తదితరులు ఉన్నారు.

## మే 18న జెఇఇ అడ్వాన్స్డ్



దేశవ్యాప్తంగా ఉన్న 23 ఐఐటీల్లో వచ్చే విద్యాసంవత్సరానికి బి.టెక్, బి.ఆర్క్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే జెఇఇ అడ్వాన్స్డ్ పరీక్షను 2025 మే 18వ తేదీన నిర్వహించనున్నారు. ఈసారి పరీక్ష నిర్వహణ బాధ్యతలు వహిస్తున్న ఐఐటి కాన్పూర్ జెఇఇ అడ్వాన్స్డ్ 2025 వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. అందులో పరీక్ష షెడ్యూల్, సిలబస్‌ను పొందుపరించింది. జెఇఇ అడ్వాన్స్డ్‌కు అర్హులైన అభ్యర్థులు వచ్చే ఏడాది ఏప్రిల్ 23 నుంచి మే 2 వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. దేశవ్యాప్తంగా 23 ఐఐటీల్లో ప్రస్తుత విద్యాసంవత్సరంలో 17,695 బి.టెక్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. వచ్చే విద్యాసంవత్సరం మరికొన్ని సీట్లు పెరిగే అవకాశం ఉంది.

# సీఎం కప్ రాష్ట్ర స్థాయి టోర్నీలో నిజామాబాద్ శుభారంభం

### రాష్ట్ర స్థాయి బేస్బాల్ ఛాంపియన్షిప్ ట్రోఫీని కైవసం చేసుకున్న జిల్లా మహిళా జట్టు

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ స్పోర్ట్స్




నిజామాబాద్ జిల్లా మహిళా బేస్బాల్ జట్టు తెలంగాణ రాష్ట్ర స్థాయి సీఎం కప్ టోర్నీలో శుభారంభం పలికింది. సీఎం కప్ 2024 క్రీడ పోటీల్లో భాగంగా హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో రాష్ట్ర స్థాయి బేస్బల్ టోర్నమెంట్ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 23 జిల్లాల జట్లు ఇందులో పాల్గొనగా వరుస విజయాలతో దూసుకెళ్లిన నిజామాబాద్, హైదరాబాద్ జట్లు ఫైనల్లో తలపడ్డాయి. హెూరా హెూరిగా సాగిన ఈ తుది పోరులో నిజామాబాద్ జిల్లా జట్టు 6 పరుగులు చేసి ఘన విజయం సాధించగా హైదరాబాద్ జట్టు 3 పరుగులతో ఓటమి చెందింది. దీంతో తెలంగాణ రాష్ట్ర స్థాయి సీఎం కప్ బేస్ బాల్ ఛాంపియన్షిప్ నిజామాబాద్ జిల్లా మహిళా జట్టు కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా బేస్బాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మధుసూదన్ రెడ్డి, వినోద్ విజయం సాధించిన జిల్లా జట్టు సభ్యులను అభినందించి హర్షం వ్యక్తం చేశారు. అనికేట్, ప్రశాంత్, మౌనిక జిల్లా జట్టుకు కోచ్ కం మేనేజర్లుగా వ్యవహరించారు.

# లయోలా పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్..

టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్





ఆహా ఏమి రుచి అనరా మైమరచి అనే సినిమా పాటను మైమరిపించేలా పలు రకాల వంట కాలను తయారు చేసి బోధన్ పట్టణంలోని లయోల పాఠశాలలో ప్రదర్శించారు. శనివారం పాఠశాలలో నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో వివిధ రకాల ఆధునిక, సాంప్రదాయ వంటకాలను తయారు చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సురేష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చదువు, క్రమశిక్షణతో పాటు నిజజీవితంలో అవసరమైన వివిధ రకాల వంటకాలు చేయడం వలన విద్యార్థుల్లో ఉత్సాహం కనబడుతుందని అన్నారు. ఫుడ్ ఫెస్టివల్ ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జంక్ ఫుడ్ తో పోశకాలున్న ఆహారాన్ని మర్చిపోతున్న ప్రస్తుత తరుణంలో సాంప్రదాయ వంటకాల ప్రాధాన్యతను తెలిపేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఇంటి వద్ద పిల్లల కోసం ఎలా వంట చేస్తున్నారు చూసి నేర్చుకోవడం ఇది ఒక రకమైన అధ్యాయం అని పిల్లల యొక్క వంటలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శ్యామ్ సుందర్, ఉపాధ్యాయులు శంకర్, శోభ, గంగామణి, మీనాక్షి ,పద్మ ,సరిత స్రవంతి, లావణ్య పాఠశాల బృదం పాల్గొన్నారు.

# సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలను పరిష్కారం చేయాలి

### ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బానోత్ రఘురాం నాయక్

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



గత 15 రోజులుగా సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయాలనీ రిలే నిరాహార దీక్షలు చేపడుతున్న సందర్భంగా ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘంగా ఉద్యోగులకు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురాం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని సమగ్ర శిక్షా ఉద్యోగులకు ఇప్పుడు వున్న ప్రభుత్వం రేవంత్ రెడ్డి కాంటాక్ట్ పద్ధతి లో పనిచేస్తున్న వారిని రెగ్యులర్ చేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు వర్తింపజేస్తున్న ఆరోగ్య భీమా 10 లక్షల రూపాయలు, జీవిత బీమా 20 లక్షల రూపాయలు ఇవ్వాలని, దాంతోపాటు దాంతో పాటు ఇంకా కొన్ని సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ వారి డిమాండ్ న్యాయ పరమైన డిమాండ్ కాబట్టి వేంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ సమ్మె ద్వారా విద్యార్థులు నష్టపోతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు కుశాల్, నవీన్ కృష్ణ, టోకు పాల్గొన్నారు.

# స్నేహ సొసైటీ ప్రతి సంవత్సరం ఒక ఆణిముత్యాన్ని తయారు చేస్తుంది

### యేసుక్రీస్తు జీవిత చరిత్రను నెమరు వేసుకుంటే నిజజీవితంలో పొరపాట్లు చేయము

### స్నేహ సొసైటీ క్రిస్మస్ వేడుకల్లో సంక్షేమ అధికారిని రసూల్

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ









సమాజంలో, సమాజ సేవలో ఎంతోమంది తమ సేవలను అందిస్తున్న తరుణంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో ఊహించని రీతిలో ప్రతి సంవత్సరం ఒక ఆణిముత్యాన్ని తయారు చేస్తున్నారని జిల్లా సంక్షేమ అధికారిని రసూల్ బి ప్రశంసించారు. మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దివ్యాంగుల పట్ల వారు చేస్తున్న సేవలను మాటల్లో వర్ణించలేని విధంగా ఉన్నాయన్నారు. ఇందులో భాగంగా క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని దివ్యాంగులచే ప్రదర్శింపబడిన యేసు క్రీస్తు జనన విశిష్టత ప్రదర్శన చాలా గొప్పగా ఉందని అభివర్ణించారు. అయితే యేసుక్రీస్తు జననం ఒక విశిష్టతతో కూడుకొని ఉందన్నారు. యేసుక్రీస్తు జీవిత చరిత్రకు సంబంధించిన పుస్తకాలు గానీ బైబిల్ గ్రంధం గానీ చదివినా, విన్నా మన జీవితంలో చాలా మార్పు వస్తుందని ఆమె అనుభవపూర్వకంగా వివరించారు. అందులోని ప్రధాన అంశాలను మన దైనందిన జీవితంలో నెమరు వేసుకుంటే మనం పొరపాట్లకు ఎటువంటి తావు ఇచ్చే అవకాశాలు ఉండదన్నారు. ఈ నేపథ్యంలో యేసు క్రీస్తు జనన విశిష్టతను చిన్నారి దివ్యాంగులు చేసిన ప్రదర్శన, కథ కళ్ళకు కట్టినట్టుగా ప్రదర్శించడం అభినందనీయమన్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఈరోజు ఒక గొప్ప శుభదినంగా భావించాల్సిన దినం అన్నారు. దివ్యాంగ విద్యార్థులను ఈ ప్రదర్శన కోసం సిద్ధం చేసిన ఉపాధ్యాయులను, వారిని ప్రోత్సహించిన యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఇదిలా ఉండగా చిన్ననాటి నుంచే గ్రామీణ ప్రాంతాల్లో విద్యనుభ్యసించే రోజుల్లో అన్ని మతాల సంస్కృతిలపై అవగాహన కల్పిస్తూ విద్యాబోధన ఉండేదని గుర్తు చేసుకుంటూ ఉదాహరించారు. ఆ రోజులు గుర్తుకు వచ్చి ఈ ప్రదర్శన ద్వారా ఎమోషనల్ గా ఫీల్ అవుతానని తెలిపారు. అయితే యేసుక్రీస్తు జనన విశిష్టత లోని ఒక అంశాన్ని గుర్తు చేస్తూ యేసుక్రీస్తు గొప్ప రక్షకుడు అని సమాచారం విన్న అప్పటి రాజు ఏడాదిలోపు శిశువులను చంపించేసారని క్రైస్తవ చరిత్ర చెబుతుందని తెలిపారు. తనకంటే గొప్పవారు ఎవరు ఉండకూడదని రాజు భావన గొప్ప రక్షకుడిగా యేసుక్రీస్తును అంగీకరించిన సందర్భాలు గుర్తు చేశారు. అందుకే యేసుక్రీస్తు ఒక పవిత్ర జన్మ ఎత్తి మానవుల పాపాలను రక్షించడానికి తిరిగి ఆయన సిలువపై బలై ప్రాణాన్ని త్యాగం చేసిన సందర్భం యేసుక్రీస్తు జనన విశిష్టతలోని ప్రధాన అంశం అని తెలిపారు. అందుకే మానవులైన మనం ఎటువంటి సందర్భంలోనూ మనకు ఎదురయ్యే ఒడిదొడుకులు అన్నిటిని కలిసిమెలిసి జయించాలని హితువు పలికారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని దివ్యాంగుల మధ్య ఇలాంటి గొప్ప కార్యాన్ని జరిపించడం పట్ల స్నేహ సొసైటీ యాజమాన్యాన్ని ప్రత్యేకంగా వినందించారు. ఇందులో భాగంగా దివ్యాంగ విద్యార్థులు యేసుక్రీస్తు జనన విశిష్టతకు సంబంధించిన సందర్భాలు సన్నివేశాలను కళ్లకు కట్టినట్టుగా ప్రదర్శించారు. అంతేకాకుండా వీరిని ప్రదర్శనకు సిద్ధం చేసిన టీచర్లు నాన్సీ మంజుల, అనసూయ, సౌందర్యాలను ప్రత్యేకంగా సన్మానించారు. అంతకుముందు స్థానిక సీఎస్ఐ చర్చ్ ఫాదర్, ప్రెస్బీటర్ ఇంచార్జ్ రెవరెండ్ సి. హెచ్. జార్జ్ విశిష్ట అతిథిగా హాజరై క్రిస్మస్ పండుగ విశిష్టతను వివరించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. స్నేహ సొసైటీ కార్యదర్శి డాక్టర్ సూరి సిద్దయ్య నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎస్. జ్యోతి, వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వరి, యూట్యూబర్ వెంకటేశ్వరరావు, శ్రీధర్, బ్రహ్మయ్య, దివ్యాంగుల పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# బోర్గం వాగు నుండి అక్రమంగా మొరం తరలింపు..

టైమ్స్ ఆఫ్ వార్త – మాక్లూర్



మాక్లూర్ మండల బోర్గం గ్రామ శివారులో గల వాగునుండి గత నాలుగైదు రోజుల నుండి రాత్రి పగలు తేడాలేకుండా, కొందరు వ్యక్తులు అక్రమంగా మొరం తరలిస్తున్నారని, మాక్లూర్ మండల బిజెపిఅధ్యక్షులు రామావత్ సురేష్ తెలియజేశారు. గత నాలుగైదు రోజుల నుండి పగులు రాత్రి అనకుండా ప్రైవేట్ వాహనాలు ద్వారా మొరం తరలించి, ఒక్కొక్క ట్రిప్ కి 500 నుంచి ₹1000 చొప్పున అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు. ఈ విషయాన్ని బోర్గం గ్రామ విడిసి పసిగట్టి సంబంధిత అధికారులకు తెలియజేసినట్టు తెలిపారు. వాగు నుండి మొరం తరలించడం ఆపించి అక్రమంగా మొరం తరలిస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు విడిసి తెలియజేశారని, మాక్లూ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు రామావత్ సురేష్ నాయక్ తెలియజేశారు.

# కోటాలో మరో విద్యార్థి ఆత్మహత్య.. ఏడాదిలో 17వ ఘటన

రాజస్థాన్ కోటాలో విద్యార్థుల ఆత్మహత్యలు కొనసాగుతున్నాయి. ఒత్తిడి కారణంగా ఇప్పటికే పలువురు విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా మరో విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బీహార్ రాష్ట్రం వైశాలి జిల్లాకు చెందిన 16 ఏళ్ల విద్యార్థి ఐఐటీ జేఈఈకి సన్నద్ధమవుతున్నాడు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి అతడు విజ్ఞాన్ నగర్ పోలీస్ స్టేషన్ సమీపంలో గల ఓ హాస్టల్‌లో ఉంటూ కోచింగ్ తీసుకుంటున్నాడు. అయితే సదరు విద్యార్థి శుక్రవారం తన గదిలో ఫ్యాన్‌కు ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడినట్టు పోలీసులు తెలిపారు. ఫ్యాన్‌కు యాంటీ హ్యాంగింగ్ డివైజ్ ఉన్నప్పటికీ అది పనిచేయలేదని పేర్కొన్నారు. ఈ సంఘటపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు వెల్లడించారు. తాజా సంఘటనతో కలిపి ఈ ఏడాది కోటాలో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడటం ఇది 17 వ సంఘటన కావడం గమనార్హం. గత ఏడాది ఏకంగా 30 మంది వరకు విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారు.

# విద్యార్థులు లక్ష్యం దిశగా దూసుకుపోవాలి

### పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు

### బోనకల్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు శిక్షణ




టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్

విద్యార్థులు లక్ష్యం దిశగా దూసుకుపోవాలని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు, పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. శనివారం బోనకల్ జూనియర్ కళాశాలలో ఎఫర్ట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపల్ లింగమనేని నళినిశ్రీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పల్లా కొండలరావు మాట్లాడుతూ విద్యార్థులు రోజుకు 24 గంటలు పని చేయాలన్నారు. నిద్ర కూడా పనేనన్నారు. ఎపుడు, ఎక్కడ, ఎలా, ఏం చేయాలో తెలుసుకుని ప్రవర్తించాలన్నారు. ఆర్థిక కుబేరుడు అంబానీకైనా అప్పుల అప్పారావుకైనా రోజుకు 24 గంటలే ఉంటాయన్నారు. ఎంత డబ్బు వెచ్చించినా ఒక్క క్షణాన్ని కూడా ఎవరూ కొనలేరన్నారు. రోజులో లక్ష్యాన్ని ఆటంకపరచే చెత్త పనులు మానేయడం, మంచి పనులలో నైపుణ్యం పెంచుకోవడం ద్వారా మిగిలే సమయాన్ని సద్వినియోగం చెసుకోవడం ద్వారా కొత్త మంచి పనులు చేపట్టవచ్చని సూచించారు. ప్రతి రాయిలో ఓ శిల్పం ఉన్నట్లే ప్రతి మనిషిలో ఓ జీనియస్ దాగి ఉంటాడన్నారు. తనలోని జీనియస్ ను వెలికి తీయడం ద్వారా ప్రతి వ్యక్తి తనకు తాను మేలు చేసుకోవడంతో పాటు కుటుంబానికి, సమాజానికి, ప్రకృతికి మేలు చేసేలా నాయకత్వ లక్షణాలు మెరుగుపరచుకోవాలని కోరారు. మాదక ద్రవ్యాల వాడకంను అరికట్టడంపై విద్యార్థులు ధైర్యంగా వ్యవహరించాలని బోనకల్ ఎస్.ఐ మధుబాబు కోరారు. డ్రగ్స్ నియంత్రణ కోసం ప్రభుత్వం, పోలీసులు చేస్తున్న కృషిని వివరించారు. కళాశాల విద్యార్థులు పావని తదితరులతో మాట్లాడించి డ్రగ్స్ నియంత్రణపై వారేం చేయాలో నేర్పించారు. విద్యార్థులు తమ కెరీర్ పై దృష్టి సారించాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఆడపిల్లలు ప్రేమ పేరుతో వంచనకు గురవుతున్న సంఘటనలను వివరించారు. విద్యార్థుల్లో నేరప్రవృత్తి అలవాటు కాకుండా సమాజంలో అందరూ బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫర్ట్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ కారుమూరు విజయ్ కుమార్, కళాశాల ఎన్.ఎస్.ఎస్ బాధ్యులు ఉన్నం రామకృష్ణ, ఎఫర్ట్ ఆర్గనైజేషన్ బాధ్యులు ముత్తారపు కరుణ, అరుణ కుమారి, నర్సమ్మ, గురవమ్మ, రాణి, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
22-12-2024


## చురుకుగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే

### ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు

పరకాల,21డిసెంబర్,టైమ్స్ ఆఫ్ వార్త:



పరకాల పట్టణంలో ఇళ్లు లేని పేదలకు ఇందిరమ్మ పథకం ద్వారా ఇళ్లు అందించాలన్న సంకల్పంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపట్టిన సర్వే జోరుగా సాగుతోందని ఇందిరమ్మ కమిటీ సభ్యులు క్రాంతిజ్యోతి డాక్టర్ రజిని రుద్రమ, ఎండీ యాకుబ్ పాషా, బొజ్జ రాధిక, వార్డు అధికారి శ్యామ్ అన్నారు. శనివారం పట్టణంలోని ఐదవ వార్డులో తొమ్మిదవ రోజు సర్వేలో వార్డు అధికారితోపాటు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 31 వరకు పూర్తి చేయాలన్న లక్ష్యంతో అధికారులు పనిచేస్తున్నారని, తొలి విడతలో సొంత స్థలం ఉన్న వారికి ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సాయం అందించనుందని, నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు రాజేష్, సాయి ముకేశ్, రోకండ్ల లక్ష్మణ్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద నగర్ డివిజన్‌లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే

### పరిశీలించిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్లోని వీకర్ సెక్షన్ కాలనీ వెంకటేశ్వర్ నగర్ లో ఇందిరమ్మ ఇండ్లు పథకం కొరకు అప్లై చేసుకున్న వారిని గుర్తించడం కోసం, సిఓ పాపగౌడ్‌తో కలిసి పరిశీలించిన, కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు. కార్పొరేటర్ మాట్లాడుతూ కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజాపాలన పేరుతో దరఖాస్తుల స్వీకరించడం జరిగింది. దానిలో ముఖ్యంగా ఆరు గ్యారెంటీలు 420 అమలు చేస్తామని చెప్పి మహాలక్ష్మి పథకం, గృహలక్ష్మి, ఇందిరమ్మ ఇల్లు, చేయూత, రైతు భరోసా పథకాల కింద అప్లై చేసుకోమని దరఖాస్తులు తీసుకోవడం జరిగింది. ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా ప్రజాపాలన అప్లికేషన్స్ దారులు అక్కడికి 50మంది వస్తే దాదాపు 30 మంది వరకి ఇందిరమ్మ ఇండ్లు పథకంలో ఆన్లైన్లో ఎంట్రీ లేదని చెప్పారు. 20 మందిలో కూడా వాళ్ళు ఐదు స్కీం లకి అప్లై చేసుకుంటే ఏదో ఒక స్కీం రెండు స్కీములు మాత్రమే ఆన్లైన్లో ఎంటర్ అయ్యి ఉన్నాయి. ఈ విధంగా మా డివిజన్లో అప్లై చేసిన వారిలో 40% వారికి కూడా ఎంట్రీ కాలేదు, ప్రభుత్వం వచ్చి సంవత్సరం అయింది. ప్రభుత్వం అసలు ఇందిరమ్మ ఇల్లు ఎక్కడ కడుతున్నారు ఎన్ని కడుతు న్నారు అన్న క్లారిటీ ప్రజలకు తెలియజేయాల్సి న బాధ్యత ప్రభుత్వానిది. ఇప్పటికే అప్లై చేసిన ఫామ్ లో ఎంట్రీలు చేయక ప్రజలు వార్డ్ ఆఫీస్ చుట్టూ తిరుగుతూ అలాగే మీరు పెట్టిన జ్యోతి రావు పూలే ప్రజా భవన్ కి వెళ్లినా కూడా ఎవరు స్పందించడం లేదని చెప్పి ప్రజలు వాపోతు న్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కానీ మంత్రులు కానీ, స్పందించి ఎవరైతే ఆన్లైన్ ఎంట్రీ కాలేదు అప్పుడు ఎవరైతే లేనివారు ఉన్నారో వారందరికీ కూడా అవకాశం ఇచ్చి ఈ పథకాలు వాళ్ళందరికి కూడా అందించే విధంగా చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు మీరు కనుక వీలైనంత తొందరగా వీళ్ళకి అవకాశం ఇవ్వకపోతే అందరి ని తీసుకొని



ముఖ్యమంత్రి నివాసం, డిప్యూటీ ముఖ్యమంత్రి, ప్రజా దర్బార్ కి వెళ్లి ధర్నా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వేముల ఆంజనేయులు, జగదీష్ గౌడ్, రాజశేఖర్, రమేష్ రావు, బాబు, రవీంద్రరావు, నాగార్జున, భారతి చౌదరి, తానారాం, కిషన్ తదితరులు పాల్గొన్నారు...

## మధుసూదన్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన పోచారం శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



కామారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి సోదరుడు ధనుంజయ్ రెడ్డి శనివారం అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించడం వలన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి. బాన్సువాడ మండలం తాడ్కోల్ గ్రామం మధుసూదన్ రెడ్డి ఇంటికి వెళ్లి పోచారం శ్రీనివాసరెడ్డి రెడ్డి ,రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు ధనుంజయ్‌రెడ్డి పార్థివదేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. మధుసూదన్ రెడ్డిని వారికుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు పోచారంతో ఉన్నారు.

## ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

### గానుగపాడు ప్రధాన సెంటర్లో భారీ కేక్ కట్ చేసిన అభిమానులు



టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

చంద్రుగొండ మండలం గానుగపాడు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వైఎస్ జగన్ అభిమాన సంఘ నాయకులు మాట్లాడుతూ తన తండ్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఏ విధంగా పేద పొడుగు బలహీన వర్గాలకు అత్యంత పారదర్శకంగా సంక్షేమ పథకాలను అందించి ప్రజల గుండెల్లో దేవుడిగా నిలిచాడని అదేవిధంగా జగన్మోహన్ రెడ్డి కూడా ప్రజలకు మంచి సంక్షేమ పథకాల అందించి తండ్రి మించిన తనయుడిగా పేరు సంపాదించి పార్టీ ప్రతిష్టను దేశవ్యాప్తంగా తెలియజేశాడని అటువంటి మహనీయుని పుట్టినరోజు వేడుకలను జరుపుకోవడం తమకెంతో ఆనందంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైఎస్ జగన్ అభిమానులు కట్ల హేమంత్, చెవుల వాసు,కొంద్రు వినోద్ దేశిబోయిన,గోపాల్ గోపాలరావు, ప్రేమ్ కుమార్ సాయి, గోపి, మణికంఠ, జగదీష్,గోపి, ప్రతిప్,చందు,లక్ష్మణ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## అమిత్ షా పై చర్యలు తీసుకోవాలి : అఖిలపక్షం డిమాండ్



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అవమానకర వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పై వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఎం, కాంగ్రెస్, సిపిఐ, కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. శనివారం మధిర కాంగ్రెస్ ఆఫీసు నందు సిపిఎం సిపిఐ కాంగ్రెస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, కాంగ్రెస్ నాయకులు చావా వేణు, సిపిఐ జిల్లా సమితి నాయకులు బెజవాడ రవిబాబు మాట్లాడుతూ అమిషాను వెంటనే మంత్రివర్గం నుండి భర్తరఫ్ చేయాలని, ఎస్సీ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని, కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీనికి నిరసనగా ఆదివారం తెలంగాణ విగ్రహం నుండి మధిర మెయిన్ రోడ్డు మీదగా అంబేద్కర్ సెంటర్ వరకు ఉదయం 1%శీ% గంటలకు నిరసన క్రామం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సిపిఐ కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ కు సంబంధించిన వారు ఈ కార్యక్రమం జయప్రదం చేయాలని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు శీలం నరసింహారావు, పట్టణ కార్యదర్శి పడకండి మురళి, నాయకులు తలపోలు రాధాకృష్ణ, పల్లికంటి వెలసన్, పెంటి వెంకటరావు, కాంగ్రెస్ నాయకులుఅద్దంకి రవికుమార్, రామారావు, జాంగిర్ శ్రీను, సిపిఎం మండల కార్యదర్శి ఓట్ల కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## పాక్‌లో అల్లర్లు.. 25 మంది పౌరులకు సైన్యం జైలు శిక్ష

పాకిస్థాన్ మిలటరీ కోర్టు 25 మంది పౌరులకు జైలు శిక్ష విధించింది. గత ఏడాది మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ ను అరెస్టు చేయడంతో నిరసనలు చేపట్టిన వీరు సైనిక స్థావరాలపై దాడి చేయడమే అందుకు కారణం. దీంతో తాజాగా పౌరులకు శిక్షను విధించింది. అల్ ఖాదిర్ ట్రస్టు కేసులో గత ఏడాది మేలో తెహ్రీక్ ఏఇన్సాఫ్ ( పీటీఐ) అధినేత , మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌ను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఈ అరెస్టును నిరసిస్తూ ఆయన మద్దతుదారులు నిరసన చేపట్టారు. ఇవి అల్లర్లకు దారి తీశాయి. రావల్పిండి లోని ఆర్మీ ప్రధాన కార్యాలయంతోపాటు ఫైసలాబాద్ లోని ఐఎస్ఐ భవనం సహా అనేక సైనిక స్థావరాలపై ఆందోళనకారులు దాడి చేశారు. దీనిపై వందలాది మంది అనుమానితులను అరెస్టు చేశారు. విచారణ నిమిత్తం 103 మందిని మిలటరీ అధికారులకు అప్పగించారు.ాజాగా ఈ ఘటనపై మిలటరీ కోర్టు విచారణ చేపట్టింది. 25 మంది పౌరులను దోషులుగా తేల్చింది. వీరికి రెండు నుంచి పదేళ్ల వరకు జైలు



శిక్షను విధించింది. మిగిలినవారికి కూడా శిక్షను విధిస్తామని గడువు ప్రక్రియ ముగిసిన తరువాత ఈ అంశాన్నీ పరిశీలిస్తామని న్యాయస్థానం తెలిపింది. ఇదిలా ఉండగా పలు కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇమ్రాన్‌ఖాన్ ప్రస్తుతం అడియాలా జైలులో ఉన్న సంగతి తెలిసిందే. ఆయనను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పీటీఐ పార్టీ మద్దతుదారులు గత నెలలో కూడా ఆందోళనలు చేపట్టారు. దాంతో రాజధాని ఇస్లామాబాద్ రణరంగంగా మారింది. ఈ ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోగా, వందలాది మంది గాయపడ్డారు.

## మ్యాజిక్ షో ద్వారా బ్యాంక్ ఖాతాదారులకు అవగాహన

### -బ్యాంకు సిబ్బంది పేరుతో వచ్చే అనుచిత ఫోన్ కాల్స్ నమ్మవద్దు



టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

మద్దుకూరు గ్రామంలో పెద్దిరెడ్డిగూడెం గ్రామీణ బ్యాంకు శాఖ వారి ఆధ్వర్యంలో సతీష్ బృంద ంచే కళాజాత కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా బ్యాంకు సేవలు ప్రధానమంత్రి జీవనజ్యోతి ప్రధానమంత్రి సురక్ష యోజన యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ పథకాలు గ్రామీణ శాఖ ఆధ్వర్యంలో ఇంటి వద్దనే గ్రామాల్లో బ్యాంకు మిత్ర సేవల ద్వారా బ్యాంకు సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. బ్యాంకు సిబ్బంది ఎవరూ కూడా ఖాతాదారులకు ఓటీపీ మరియు ఇతర సమాచారం కొరకు ఫోన్ కాల్ చేయరని ఇటువంటి అనుచిత ఫోన్ కాల్ ను నమ్మవద్దని తెలిపారు.ముఖ్యంగా బ్యాంకుల్లో ఖాతాదారులు డబ్బులు డిపాజిట్ రూపంలో పెట్టడం ద్వారా అధిక మొత్తంలో వడ్డీతోపాటు వారి అవసరాలకు అనుగుణంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ ప్రణీత్ క్యాషియర్ కార్తీక్ బ్యాంకు సిబ్బంది సత్యనారాయణ గ్రామ దీపిక రాజకుమారి ఖాతాదారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ లెదర్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయండి

- మాదిగ జాతి పారిశ్రామిక రంగంలో అభివృద్ధి చెందే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం చర్యలు చేపట్టండి
- తన రాజకీయ ఆర్థిక స్వలంబన కోసం బిజెపి చెంతన చేరిన మందకృష్ణ మాదిగ
- తెలంగాణ కాంగ్రెస్ దళిత ఇండస్ట్రియల్ అసోసియేషన్ కన్వీనర్ పులిగిల్ల బాలయ్య

టైమ్స్ ఆఫ్ వార్త - ప్రత్యేక ప్రతినిధి కాజా భాయ్



తెలంగాణ రాష్ట్రంలో 65 లక్షల మంది మాదిగ జాతికి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పారిశ్రామిక రంగంలో లబ్ధి చేకూర్చే విధంగా తెలంగాణ లెదర్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ దళిత ఇండస్ట్రియల్ అసోసియేషన్ కన్వీనర్ పులిగిల్ల బాలయ్య కోరారు. టైమ్స్ ఆఫ్ వార్త ప్రత్యేక ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ భారత దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం పారిశ్రామీకరణలో భాగంగా తోళ్ల పరిశ్రమను గుర్తించి ప్రత్యేక పరిశ్రమగా ప్రోత్సహించడంతో 1974లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ప్రభుత్వం లిడ్ క్యాప్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిందని పులిగిల్ల బాలయ్య గుర్తు చేశారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వాల హాయంలో మాదిగ జాతిని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేం దుకు ఎంతగానో కృషి చేసిందని ఆయన వివరించారు. సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన అనంతరం ఏర్పడ్డ టిఆర్ఎస్ ప్రభుత్వం మాదిగలను ఓటు బ్యాంకుగా వాడుకున్నారే తప్ప వారి సంక్షేమం కోసం తెలంగాణ లెదర్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడంలో విఫలమైందని పులిగిల్ల బాలయ్య ఆవేదన వ్యక్తపరిచారు. అంతేగాక తోళ్ల ఉత్పత్తులు తయారు చేయడం, మాదిగ జాతికి మార్కెటింగ్ సౌకర్యం కల్పించడంలో కెసిఆర్ ప్రభుత్వం ఘోరంగా విఫల మైందని ఆయన దుయ్యబట్టారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో ఏర్పాటు చేసిన లిడ్ క్యాప్ సంస్థను ప్రోత్సహించ కపోవడంతో అది స్లీపింగ్ దశకు చేరుతుందని ఆయన వాపోయారు. రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వ హాయంలో ఆదరణకు నోచుకోని లీడ్ క్యాప్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి తోళ్ళ ఉత్పత్తులపై ఆధారపడి జీవిస్తున్న 65 లక్షల మాదిగ జాతికి ఆదుకున్నట్లయితే తాము కాంగ్రెస్ పార్టీ రుణం తీర్చుకున్న వారమవుతామని తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ పులిగల బాలయ్య అన్నారు. కెసిఆర్ ప్రభుత్వ హాయంలో చర్మకారుల అభివృద్ధి కోసం తూతూ మంత్రంగా ఏర్పాటుచేసిన 12 పార్కులను అభివృద్ధి పరచకుండా ఉత్సవ విగ్రహాలుగా ఉండిపోయాయని ఆయన వివరించారు. చర్మకారుల కోసం నాటి ప్రభుత్వం కేటాయించిన భూములను రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్వాధీన పరుచుకొని అభివృద్ధి పర్చాలని ఆయన కోరారు. మాదిగ జాతి ఆర్థిక, పారిశ్రామిక అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ లెదర్ ఇండస్ట్రియల్ ప్రమోషన్ కార్పొరేషన్ పేరును మార్చి తెలంగాణ మాదిగ లెదర్ ఇండస్ట్రియల్ ప్రమోషన్ కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. గతంలో ఏర్పాటు చేసిన పార్కుల ను గుర్తించి ప్రతి జిల్లాకు ఒక లెదర్ పార్కును ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే తెలంగాణ మాదిగ లేదర్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ ద్వారా ఉత్పత్తి చేసే పోలీస్ శాఖ షూస్లు.బెల్ట్ లు, ఆర్టీసీలో కండక్టర్లకు ఇచ్చే బ్యాగు లు, గురుకుల పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం అందజేసే బూట్లు బెల్టులు తదితర వస్తువులు లీడ్ క్యాప్ ద్వారానే ఉత్పత్తి చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆయన కోరారు అదేవిధంగా ప్రతి జిల్లాలో కేంద్రాలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన విన్నవించారు. లిడ్ క్యాప్ సంస్థ ఆధ్వర్యంలో రెండు శిక్షణ సంస్థలు, డిజైనింగ్ సంస్థలను ఏర్పాటు చేసి శిక్షణ ఇచే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. అంతేగాక మహబూబ్ నగర్ జిల్లా జైని కుంటలో 20 ఎకరాలు, పోలేపల్లి గ్రామంలో మరో 20 ఎకరాలు, వరంగల్ జిల్లా స్టేషన్ ఘన్పూర్ లో 20 ఎకరాలు, ఖమ్మం జిల్లా మల్లెమడుగులో 20 ఎకరాలు, నిజాంబాద్ జిల్లా ఆర్మూర్ లో 20 ఎకరాలు, మెదక్ జిల్లా దుద్దెఢ 20 ఎకరాలు, ఆదిలాబాద్ జిల్లా మండమర్రి లో 20 ఎకరాలు, కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో 20 ఎకరాల తో పాటు రుక్మాపూర్ లో 20 ఎకరాలు, అదేవిధంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా దండేపల్లి లో 20 ఎకరాల చొప్పున నాటి ప్రభుత్వం భూములను గతంలో మినీ లెదర్ పార్కుల ఏర్పాటు కోసం కేటాయించడం జరిగిందని వివరించారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ భూములను స్వాధీన పరచుకొని కాంగ్రెస్ మినీ లెదర్ పార్కులను పునరుద్ధరింప జేసి మాదిగ జాతి ఆర్థికాభివృద్ధి కోసం కృషి చేసే విధంగా చర్యలు చేపట్టాలని తెలంగాణ దళిత్ ఇండస్ట్రియల్ అసోసియేషన్ కన్వీనర్ పులిగిల్ల బాలయ్య ముఖ్యమంత్రితో కోరారు. దేశంలో వ్యవసాయ రంగానికి కొన్ని రాష్ట్రాలలో పిలువబడే చమార్లు, తెలుగు రాష్ట్రాలలో పిలువబడే మాదిగ జాతిని ప్రోత్సహించడం వల్ల తోళ్ల పరిశ్రమ ఘనసీయంగా అభివృద్ధి చెందిన విషయాన్ని ఆయన వివరించారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వాలు చేయూత నివ్వడంతో మాదిగ జాతి తోళ్ల పరిశ్రమలో వివిధ రకాల వస్తువులను తయారుచేసి 35 వేల కోట్ల టర్నోవర్ వ్యాపారాన్ని చేయగలిగిందని అన్నారు. అంతేగాక ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో వివిధ రకాల చర్మాలతో వస్తువులను తయారు చేసి క్రయ విక్రయాలు నిర్వహించడంతో మాదిగ జాతి ఆర్థికంగా బలోపేతం కాగలిగిందని ఆయన గుర్తు చేశారు.

## వివాహ బంధంపై సుప్రీం ఆసక్తికర వ్యాఖ్యలు

వివాహ బంధంపై సుప్రీం కోర్టు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. భార్యాభర్తల బంధం అనేది పరస్పర విశ్వాసంపై ఆధారపడి ఉంటుందని పేర్కొంది. తనకు విడాకులు మంజూరు చేస్తూ మద్రాస్ హైకోర్టు మధురై బెంచ్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ ఓ మహిళ దాఖలు చేసిన పిటిషన్‌పై న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ జంట దాదాపు 20 ఏళ్లుగా దూరంగా ఉంటోంది. గతంలో వీరిద్దరికి విడాకులు మంజూరు చేస్తూ మద్రాస్ హైకోర్టు మధురై బెంచ్ తీర్పు వెలువరించింది. దీన్ని సవాల్ చేస్తూ ఆమె సుప్రీం కోర్టును ఆశ్రయించింది. తాజాగా ఈ కేసును పరిశీలించిన అత్యున్నత న్యాయస్థానం.. హైకోర్టు ఆదేశాలను సమర్థించింది. “ వివాహబంధం అనేది పరస్పర విశ్వాసం,సహచర్యం, భాగస్వామ్య అనుభవాల పునాదులపై నిర్మితమై ఉంటుంది. ఈ కేసులో దంపతులు ఇవేమీ లేకుండా చాలా కాలంగా వేర్వేరుగా ఉంటున్నారు. ఇద్దరి మధ్య విరోధాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో బంధాన్ని పునరుద్ధరించే అవకాశం లేదనేది స్పష్టమవుతోంది ” అని పేర్కొంది.

TIMES OF VARTHA (22-12-2024)MAD_times of varha main (13-2).qxd 12/22/2024 5:36 AM Page 6



# నేరాల నియంత్రణలో సీసీటీవీలు కీలక పాత్ర పోషిస్తాయి

### ఫిరోజ్ గూడ ప్రార్థనా మందిరం మసీద్‌లో 8 సీసీటీవీ కెమెరాలను ప్రారంభించిన బాలానగర్ సీఐ నర్సింహా రాజు..

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి




బాలానగర్ సీఐ నర్సింహా రాజు నెత్రుత్వంలో ఇటీవల నిర్వహించిన ప్రార్థనా మందిరాలలో సీసీటీవీల ప్రాముఖ్యత అవగాహనా కార్యక్రమంలో భాగంగా బాలానగర్ డివిజన్ పరధిలోని ఫిరోజ్ గూడలోని జామియా మసీద్ ఇ- అన్వర్ల్ ఇస్లాం వారు సమాజ భద్రతలో భాగంగా 8 సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేశారు. శనివారం సీఐ నర్సింహా రాజు సెక్టార్ ఎస్ఐ సుభాష్ తోకలసి వాటిని ప్రారంభించారు మసీద్ పెద్దలను అభినందించారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ ప్రార్థనా మందిరాలలో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడానికి ప్రధాన కారణం భద్రతను పెంచడమేనని తెలిపారు. ప్రార్థనా మందిరాలు తరచుగా పెద్ద సమూహాలను ఆకర్షిస్తాయన్నారు, ముఖ్యంగా మతపరమైన పండుగల సమయంలో, ఇవి అధిక ప్రాముఖ్యత కలిగిన ప్రదేశాలు కావునా భద్రత కీలకమని సూచించారు. అంతేకాక సమాజ భద్రతలో భాగంగా ప్రతి మతానికి చెందిన ప్రార్థనా మందిరాలలో సీసీటీవీలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఇందుకొరకు కావలసిని సాంకేతిక సహకారం అందిస్తామన్నారు. నేర నియంత్రణలో సీసీటీవీలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ ఖదీర్, సుధాకర్ రెడ్డి, మసీద్ పెద్దలు ఏం.డి. బాషా, షార్ఫుద్దీన్, ఇలియాజ్, మాసూద్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు...

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేసిన ఇంచార్జి బండి రమేష్..

### పేదల పాలిట గొప్ప వరం ముఖ్య మంత్రి సహాయనిధి : బండి రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం లోని అల్లాపూర్116 చెందిన జైనథ్ సుల్తానా, డాటర్/ఆఫ్ షేక్ గౌస్ కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిదికి ధరకాస్తూ చేసుకోగ 32,500/- రూపాయలు మంజురు అయినవి. చెక్కును బండి రమేష్ చేతులమీదుగా బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం అందచేయడం జరిగింది. ..ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, అస్లాం, రాజేందర్ ,కిట్టు , నరేందర్, అరుణ్, పర్వేజ్, రవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్దిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఇంచార్జి బండి రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## శ్రీనిధి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్య నిరంకుశ వైఖరికి పరాకాష్ట..

### ఫీజు ల కోసం విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్న శ్రీనిధి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్య దిష్టిబొమ్మ దహనం..

### జెఎన్టీయూహెచ్ ప్రొటెక్షన్ ఫోర్స్

### విద్యార్థి నాయకులు జవ్వాజి దిలీప్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ఫీజు రీయింబర్స్ మెంట్ ఒకాయిలు ప్రభుత్యం విడుదల చేయలేదని, విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్న శ్రీనిధి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్య దిష్టిబొమ్మ దహనం చేయటం జరిగింది– జె ఎన్ టి యూ హెచ్ ప్రొటెక్షన్ ఫోర్స్.. ఈ రోజు అనగా శనివారం రోజున స్థానిక జె ఎన్ టి యూ హెచ్ కూకట్ పల్లి విశ్వ విద్యాలయంలో, జె ఎన్ టి యూ ప్రొటెక్షన్ ఫోర్స్, స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ ఆధ్వర్యంలో , ప్రభుత్వం నుండి రావాల్సిన ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులు రాలేదని, ఆయా విద్యార్థుల హాల్ టికేట్లను నిలిపివేసి, విద్యార్థులను పరీక్షలకు దూరం చేసే నికృష్ట ప్రయత్నాలకు శ్రీకారం చుట్టిన శ్రీనిధి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్య దిష్టిబొమ్మ దహనం చేయటం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు జవ్వాజి దిలీప్, మాట్లాడుతూ వాస్తవానికి రాష్ట్రంలో విద్యార్థులు ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల కాక తీవ్ర ఇబ్బందులు కు గురవుతున్నారని అయితే ఫీజు రియంబర్స్మెంట్ నిధులు రాలేదని విద్యార్థులకు హాల్ టికెట్లను నిలిపివేయటం అత్యంత దారుణమైన విషయమని, విద్యార్థుల తల్లి తండ్రులకు ఫోన్ ద్వారా సంప్రదించి, ప్రభుత్నం నుంచి 'వచ్చే ఫీజు రీయింబర్స్ మెంట్ మొత్తాన్ని మీరే చెల్లించండి అని, ప్రభుత్యం విడుదల చేసాక తిరిగి ఇచ్చేస్తామని, శ్రీనిధి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం విద్యార్థులపై ఒక్కో విద్యార్థిపై అదనంగా 1,40,000 రూపాయల అదనపు భారాన్ని వేయాల నికోవటం అత్యంత దౌర్భాగ్యమని ఆవేదన వ్యక్తం చేసారు ఇప్పటికీ టీజీసిహెచ్ సి, యూజీసీ, జెఎన్ టియూ అధికారులు ఫీజులు, పరీక్షలకు, ధృవ పత్రాలకు ముడి పెట్ట వద్దని అనేక సర్క్యులర్స్ ఇచ్చినప్పటికీ, ఆయా ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం, ఆయా సర్క్యులర్స్ తుంగలో తోక్కిపడేస్తూన్నారని, ఇటువంటి కళాశాలలకు కేవలం నోటీసులు ఇస్తే ఎటువంటి పరిస్థితి వుండదని, ఆయా కళాశాలలకు రానున్న రోజుల్లో సీట్ల పెంపునకు మరియు కళాశాల రెన్యువలస్ అనుమతులకు ఎట్టిపరిస్థితుల్లో సహాకరించకుండా ఉండాలని డిమాండ్ చేసారు. అదే విధంగా కళాశాల ప్రిన్సిపాల్ యాజమాన్యంతో మాట్లాడాలని, మాట్లాడే వరకు విద్యార్థుల పరీక్షలను సైతం వాయిదా వేయటం, శ్రీనిధి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్య నిరంకుశ వైఖరికి పరాకాష్ట అని రానున్న రోజుల్లో ఏ ఇంజనీరింగ్ కళాశాల సైతం ఇటువంటి తుగ్లక్ చర్యలకు పాల్పడకుండా జెఎన్ టి యూ టీజీసిహెచ్ఇ, యూజీసీ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. 'లేనియెడల రానున్న రోజుల్లో శ్రీనిధి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యంపై, విద్యార్థులను ఫీజుల విషయంలో ఇబ్బందులకు గురి చేస్తున్న కళాశాలల యాజమాన్యాల పై తీవ్ర తరమైన 'ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు సిధార్థ కుమార్ అనీష్, కిరన్ కుమార్, కళ్యాణ్, కాశీ, సాత్విక్ విశ్వనాధ్, దుర్గ, ధనుంజయ్, శ్రీనివాస్, సాగర్, హేమంత్, విశాల్ శ్రీకాంత్ చందు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రంలో ప్రమాదవశాత్తు మరణించిన

## జన సైనికుల కుటుంబాలకి భీమా చెక్కులను అందజేసిన ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో ప్రమాదవశాత్తు మరణించిన జన సైనికుల కుటుంబాలకి భీమా చెక్కు లను అందజేసిన తెలంగాణ రాష్ట్ర నాయకులు. మాదాపూర్ జనసేన పార్టీ ఆఫీస్ నందు ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో ప్రమాదవసత్తు మరణించిన నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గముకు చెందిన జన సైనికుడు గంగాపురం వెంకటేష్ కుటుంబానికి, రంగారెడ్డి ఉప్పల్ నియోజకవర్గంకి చెందిన జన సైనికుడు మహతి శ్రీనివాస్ కుటుంబానికి , మహబూబ్నగర్ జిల్లా వనపర్తి నియోజకవర్గం కి చెందిన జన సైనికుడు కే.పవన్ కుమార్ కుటుంబానికి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సూచనల మేరకు, కుటుంబానికి 5 లక్షల చొప్పున తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రాధా రాం రాజలింగం, కూకట్ పల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ చేతులమీదుగా అందించడం జరిగినది..ఈ కార్యక్రమంలో జనసేన వీర మహిళా విభాగం చైర్మన్ మండపాక కావ్య, జనరల్ సెక్రెటరీ పొన్నూరు శిరీష, వైస్ ప్రెసిడెంట్ నిహారిక నాయుడు, ఆర్గనైజింగ్ సెక్రటరీ లిఖిత, వైరా ఇంచార్జ్ ఎమ్మెల్యే కంటెసెంట్ సంపత్ నాయక్ మునుగోడు ఇంచార్జ్ రవీందర్ రెడ్డి, హుజూర్ నగర్ ఇంచార్జ్ నాగేశ్వరరావు శివారెడ్డి, కిరణ్, కొల్లా శంకర్ ,ముకుంద , గ్రేటర్ లోని నాయకులు జన సైనికులు,వీర మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ఏసుక్రీస్తు ప్రబోధించిన ప్రేమ, దయ, కరుణను అలవర్చుకోవాలి

### నల్లబెల్లిలో ఘనంగా మినీ క్రిస్మస్ వేడుకలు

వర్ధన్నపేట,21డిసెంబర్,టైమ్స్ ఆఫ్ వార్త:





ఏసుక్రీస్తు ప్రబోధించిన ప్రేమ, దయ, కరుణను ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని బిషప్ డానియేల్ అన్నారు. శనివారం వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలోని ఏక్లేసియా ప్రార్ధన మందిరంలో పాస్టర్ సుమన్ ఆధ్వర్యంలో మినీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాజిపేట ఏక్లేసియా మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు, బోధకులు, దైవ జనులు బిషప్ డానియేల్ కల్యాణపు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీస్తు చూపిన మార్గంలో మానవులంతా నడుచుకోవాలన్నారు. లోక కళ్యాణం కోసం యేసు ప్రభువు కన్యక గర్భమందు జన్మించాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘపెద్దలు అబ్రహాము, ఏలియా, ప్రవీణ్, కరుణాకర్, భాస్కర్, అనిల్, కొమురయ్య, యాకయ్య, విజయ, రాణి, కృష్ణవేణి, రజిత, స్వరూప, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# నిర్వాసితుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

- దేవాదుల భూ నిర్వాసితులకు నష్టపరిహారం
- 250 మందికి రూ.11 కోట్ల 40 లక్షల రూపాయలు మంజూరు
- చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి

పాలకుర్తి,21డిసెంబర్,టైమ్స్ ఆఫ్ వార్త:





భూ నిర్వాసితుల అభ్యున్నతే ప్రభుత్వ అసలు లక్ష్యం అని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి పేర్కొన్నారు. పెద్దవంగర మండలం పోచంపల్లి గ్రామంలో పాలకుర్తి నియోజకవర్గంలోని దేవాదుల భూ నిర్వాసితులకు ప్యాకేజ్ (6) ద్వారా నిధుల మంజూరి పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యశస్విని ఝాన్సీ రెడ్డి హాజరై, చెక్కులను పంపిణి చేశారు. 250 మంది దేవాదుల భూ నిర్వాసితులకు నష్టపరిహారంగా మంజూరైన రూ.11 కోట్ల 40 లక్షల రూపాయల విలువ గల చెక్కులను నిర్వాసితులకు న్యాయపరంగా పంపిణీ చేశారు. ఈ ప్యాకేజ్ ద్వారా భూ నిర్వాసితులకు ఆర్థిక సహాయం అందించడం మాత్రమే కాకుండా, వారి జీవన ఉన్నతికి అవసరమైన అన్ని విధాల సహకారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్టు వంటి అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్రానికి ప్రగతి దిశగా ముందడుగు వేయిస్తాయని, అయితే ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రభావితమైన ప్రజల హక్కులు, జీవనోపాధి నష్టపోకుండా చూసుకోవడం ప్రభుత్వ బాధ్యత అని గుర్తుచేశారు. భూమి కోల్పోయిన వారికి ఆర్థిక సహాయం అందించటం ద్వారా కొత్త జీవనశైలిని ఏర్పరచుకునే అవకాశం కల్పించడం, సమగ్ర పునరావాస పథకాలు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ ప్యాకేజ్ (6) ద్వారా పారదర్శక విధానం ద్వారా నిధుల పంపిణీ జరుగుతుందని, ప్రతి న్యాయమైన వ్యక్తికి ఇది ఉపయోగకరమవుతుందని చెప్పారు. భూ నిర్వాసితుల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన ఈ కీలక కార్యక్రమం న్యాయబద్ధతతో కూడిన అభివృద్ధికి పునాది వేస్తుందని స్పష్టం చేశారు. భూ నిర్వాసితుల కష్టాలను పరిష్కరించడంలో కీలక భూమిక పోషిస్తుందని, నిధుల పంపిణీ సమయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. సమాజంలోని అన్ని వర్గాలకు స్ఫూర్తి కలిగించే కార్యక్రమమని అభివర్ణించారు. ఈ పథకం విజయవంతం కావడంలో ప్రతి ఒక్కరి సహకారం ముఖ్యమని, ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా సహాయపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మార్కెట్ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి, తొర్రూరు ఆర్డీఓ, ఇరిగేషన్ ఈఈ, ఏఈలు, ఎంపీడీఓ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్యానాయక్, మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్, ధరావత్ సురేష్ నాయిక్, సంచు సంతోష్, సీనియర్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, నరేందర్ రెడ్డి, రంగు మురళి, డైరెక్టర్లు మన్మోహన్ రెడ్డి, పూర్ణ చందర్, గోపాల్, గ్రామ పార్టీ అధ్యక్షులు రాసాల ప్రభాకర్, వేణు, రాజు, సోము నాయక్, సమ్మయ్య, యువజన నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సిసి కెమెరాలు నిఘా నేత్రాలు, నేరాలను నియంత్రించడానికి దోహదపడుతాయి

### సిఐ క్రాంతి కుమార్

### నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించిన హాఫీజ్ పెట్ కార్పొరేటర్ పూజిత గౌడ్, ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



సిసి కెమెరాలు నిఘా నేత్రాలు, నేరాలను నియంత్రించడానికి సిసి కెమెరాలు ఎంతో దోహదపడుతాయి. హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని జనప్రియ నగర్ 2 వెల్ఫేర్ అసోసియేషన్ నందు కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను మియపూర్ సిఐ క్రాంతి కుమార్, ఎస్.ఐ నర్సింహ రెడ్డి, తో కలిసి సీసీ కెమెరాలను ప్రారంభించారు హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత గౌడ్, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిసి కెమెరాల ద్వారా నేరస్తులను పట్టుకోవడంలో పోలీస్ శాఖ వారికీ ఒక ఆయుధంగా మారిందని,నేరాలనున అరికట్టడంలో సిసి కెమెరాలు ప్రధానపాత్ర పోషిస్తుందని,సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా ప్రజలు ఎటువంటి భయాందోళనకు గురి కాకుండా ప్రశాంత వాతావరణంలో జీవించొచ్చు అని తెలిపారు.. కాబట్టి ప్రతి ఒక్కరూ తమ తమ కాలనీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సంక్షేమ సంఘం నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర లేబర్ సెల్ వైస్ చైర్మన్ నల్ల సంజీవ రెడ్డి,నియోజకవర్గ నాయకులు బలింగ్ యాదగిరి గౌడ్, కట్ల శేఖర్ రెడ్డి,వెంకట్ సుబయ్య, లక్ష్మయ్య, సుదర్శన్, కిష్టయ్య, రాము, నవీన్, రవి, యాదగిరి, పాషా,మల్లేష్, జనప్రాయా నగర్ 2 అధ్యక్షులు పరమేష్,నగర్ 1 జయసూర్య,శివ కిషోర్, సత్యనారాయణ, కొండల్ రావు, బాలాజీ,లక్ష్మీ రెడ్డి,గౌరీ ప్రసాద్,కిరణ్, లింగ్ రెడ్డి,వెంకట్ రమణ, చందనగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మధు, ముజీబ్,రాజా,వాసి రెడ్డి,కులకర్ణి,డి.అశోక్ తదితరులు పాల్గొన్నారు..

## అంగన్వాడి కేంద్రంలో వీరబాల దివాస్

వరంగల్,21డిసెంబర్,టైమ్స్ ఆఫ్ వార్త:




ఐసిడిఎస్ వరంగల్ ప్రాజెక్టు ఉర్సు సెక్టార్ సూపర్వైజర్ బత్తిని రమాదేవి అధ్యక్షతన 32 వ డివిజన్ ఎస్ఆర్ఆర్ తోట బీరన్నకుంట అంగన్వాడి కేంద్రంలో వీరబాల దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంగన్వాడి కేంద్ర పర్యవేక్షణ చైర్ పర్సన్ కార్పొరేటర్ పల్లం పద్మ పాల్గొని మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రానికి మూడు నుండి ఆరు సంవత్సరాలలోపు పిల్లలను తప్పకుండా పంపించాలని సూచించారు. అంగన్వాడి కేంద్రంలో ఆటపాటలతో విద్య నేర్పించడం, పిల్లలకి పౌష్టికాహారం, స్నాక్స్, గుడ్లు అందించి వారి ఆరోగ్యానికి, మానసిక, శారీరక అభివృద్ధికి అంగన్వాడి కేంద్రాలు తోడ్పడుతున్నాయని తెలిపారు. సూపర్వైజర్ బత్తిని రమాదేవి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో ఆట, పాట, కథలు, సంభాషణ, మంచి అలవాట్లు, సృజనాత్మకత, బడికి సంసిద్ధత, సైన్స్ అనుభవాలు వంటి కార్యక్రమాలు నిపుణులు సూచించబడిన ప్రీస్కూల్ కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందని పేర్కొన్నారు. అంగన్వాడీ టీచర్లు తప్పకుండా ప్రీస్కూల్ సిలబస్ ప్రకారం సమయపాలన పాటిస్తూ నిర్వహించాలని, ప్రీ స్కూల్ నిర్వహణ ఒక ఉద్యమంలా చేపట్టాలని అంగన్వాడి టీచర్లకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్ర పర్యవేక్షణ కమిటీ సభ్యులు అశ్విని, శైలజ, అస్మ, సౌజన్య, ఉష అంగన్వాడి టీచర్లు విజయలక్ష్మి, సరిత, ఆయా పద్మ, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
22-12-2024


# అమిత్ షా...అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు మీకు తగునా...!

### కాంగ్రెస్ పార్టీ పరకాల ఎస్సీ విభాగం అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి



పరకాల,21డిసెంబర్,టైమ్స్ ఆఫ్ వార్త: కేంద్ర హోం శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసేప్పుడు రాజ్యాంగబద్ధంగా నడుచుకుం టానని పలికిన అమిత్ షా మరి ఆ రాజ్యాంగ నిర్మాణ కర్త అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ పరకాల ఎస్సీ విభాగం అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి అన్నారు. శనివారం పరకాల పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేవుడు మన విశ్వాసం, నమ్మకం, అంబేద్కర్ మన భవిష్యత్తు అని దేవుడికి అంబేద్కర్ కు తేడా లేదా అని అమిత్ షా ను ప్రశ్నించారు. అగ్రకుల అహంకారంతో దళిత సామాజిక వర్గాలు ఆలయాలకు ఆమడ దూరంలో ఉంటే నేడు అందరూ సమానులే అందరికీ దైవం ఒకటే అని అంబేద్కర్ రచించిన రాజ్యాంగం హక్కులు కల్పిస్తేనే మనం అందరం ఆలయాల్లోకి వెళుతున్నా మని, దేవుడికి నమస్కరిస్తున్నామని గుర్తు చేశారు. అలాంటి పవిత్ర గ్రంధాన్ని మనకు అందిం చిన అంబేద్కర్ భారతీయులందరి దృష్టిలో దైవంతో సమానమేనని ఇది మీకు తెలియదా అమిత్ షా అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రజలే ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకుంటారు. అందుకు 18 సంవత్సరాలు వయసు దాటిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందేలా రాజ్యాంగాన్ని పొందుపరిచిన మహనీయులు అంబేద్కర్ అని, నేడు అమిత్ షా ఎంపీగా గెలిచి కేంద్ర హోం మంత్రిగా కొనసా గుతున్నారంటే అది అంబేద్కర్ బిక్షే అనేది మరవద్దని హితవు పలికారు. దేవుడికి అంబేద్కర్ కి అస్సలు సంబంధం లేదు ఏం మాట్లాడుతున్నాడో అర్థం కాని అమిత్ షా భారతదేశానికి హోం శాఖ మంత్రిగా ఉండవచ్చునా అని ప్రజల ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు.

# మండలంలో పర్యటించిన జిల్లా పంచాయతీ అధికారి

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్



ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుల సర్వే పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి ఈ ఆశలత అన్నారు.శనివారం పెద్దబీరవల్లి, రావినూతల గ్రామాల్లో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే ను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల సర్వే పై దరఖాస్తుదారులకు ముందస్తు సమాచారం అందించాలని, ప్రజలు సైతం అవసరమైన డాక్యుమెంట్లను సిద్ధం చేసుకుని సర్వే కోసం వచ్చే ఎన్యుమరేటర్ లతో సహకరించాలని ఆమె సూచించారు. ప్రతిరోజు నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు ఎన్యుమరేటర్ లు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తు సర్వే పూర్తి చేయాలని, ప్రతి దరఖాస్తు ద్వారానే ఇంటికి వెళ్లి ప్రస్తుత స్థితి గతి తెలిసేలా ఫోటో యాప్ లో అప్లోడ్ చేయాలని, ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియలో ఎటువంటి పొరపాటు రావడానికి వీలు లేదని ఆమె తెలిపారు.ఈ తనిఖీల్లో ఎంపీఓ వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, పెద్దబీరవల్లి పంచాయతీ కార్యదర్శి తలుపుల రాము, రావినూతల పంచాయతీ కార్యదర్శి డి.వినోద్ కుమార్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజీనామాకు సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)..



శనివారం హైదరాబాద్‌లోని శాసనసభలో రైతు భరోసా స్వల్పకాలిక చర్చపై ఆయన మాట్లాడారు. పాన్‌కార్డు, ఐటీ చెల్లిస్తున్న వారికి, పోడు రైతులకు, పత్తి, కంది పంటల కాల పరిమితి ఎనిమిది నెలలు కాబట్టి వారికి రైతు భరోసా ఇస్తారా? కోత పెడతారా? చెప్పాలని డిమాండ్ చేశారు. వారికి భూమితో ఉన్న అనుబంధాన్ని తుంచేస్తారా? అని ప్రశ్నించారు. రైతు భరోసా స్వల్పకాలిక చర్చలో ఆయన మాట్లాడారు. ఎన్నికలకు ముందుకు రైతుబంధుపై కాంగ్రెస్ పార్టీ అబద్ధాలు ప్రచారం చేసిందని విమర్శించారు. రైతు పచ్చబడితే కొందరికి కండ్లు ఎర్రబడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నదాత బాగుపడితే కొందరు ఓర్వలేకపోయారని చెప్పారు. వందల ఎకరా లున్న రైతులకు, పెద్ద రైతులకు పెట్టుబడి సాయం ఇచ్చామని తమపై దుష్ప్రచారం చేశార న్నారు. 'నూటికి 95శాతం మంది చిన్న సన్నకారు రైతులే ఉన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం తెలంగాణలో 91.33 శాతం మంది లబ్దిదారులు ఐదెకరాలు అంతకంటే తక్కువ ఉన్నవారే. 7.28 శాతం మంది ఐదు నుంచి 10 ఎకరాల మధ్య ఉన్నారు. పదెకరాలపై ఉన్నవారు కేవలం 1.39 శాతమే. 25 ఎకరాలున్నవారు 0.9 శాతం' అని అన్నారు. రూ.72 వేల కోట్ల రైతుబంధులో పెద్ద రైతులకు ఇచ్చింది 1.39 శాతం మాత్రమేనని వెల్లడించారు. అందులో 80శాతం మంది లబ్దిదారులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సామాజిక వర్గాలకు చెందిన వారే ఉన్నారని తెలిపారు. అందులో బీసీలు 54 శాతం, ఎస్సీలు 13శాతం, ఎస్టీలు 13 శాతం ఉన్నారనీ, 70 శాతం రైతుబంధు పైసలు వారి ఖాతాల్లో పడ్డాయన్నారు. 4.5 లక్షల ఎకరాల ఆర్వోఎఫ్ఆర్ భూములను గిరిజనులకు ఇచ్చామన్నారు. ఆ భూముల్లో ఒక్క పంట మాత్రమే పండుతుందనీ, వారికిచ్చే పంటసాయంలో కోత పెట్టొద్దని ఆయన సూచించారు.

# రాళ్లు, గుట్టలకూ రైతుభరోసా ఇద్దామా?

(మొదటి పేజీ తరువాయి)..

రాజకీయాల కోసం వారు సభలో నానా అల్లరి చేసినా, కనీసం స్పీకర్‌కు రాతపూర్వకంగా సలహాలు, సూచనలు ఇస్తే, వాటిని పరిశీలించి, నిర్ణయాలు తీసుకుంటామన్నారు.

### రాళ్లు, గుట్టలకూ ఇద్దామా?

బీఆర్ఎస్ హయాంలో రైతు బంధు ఉద్దేశం పెట్టుబడి సాయం పథకమనీ, గడచిన పదేండ్లలో రూ.72,817 కోట్లు దీనికోసం ఖర్చు చేశారని సీఎం వివరించారు. వీటిలో రూ.22 వేల కోట్ల ప్రభుత్వ సంపదను సాగులో లేని భూములు, గుట్టలు, రియల్ ఎస్టేట్ వెంచర్లు, జాతీయ, రాష్ట్ర రహదారుల నిర్మాణం కోసం సేకరించిన భూములు, దొంగ పాస్‌బుక్కులు సృష్టించిన వారికి, క్రషర్ యూనిట్లకు, మైనింగ్ భూములకు, అనర్హులకు ఆయాచిత లబ్ది చేకూర్చారని ఆక్షేపించారు. ఇప్పుడు కూడా రైతు భరోసాను అలాగే ఇద్దామా%ౌ% అని ప్రతిపక్షాలను ఉద్దేశించి అడిగారు. గతంలో గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని రాజీవ్ రహదారికి, ఆమన్‌గల్ ప్రాంతంలో శ్రీశైలం రోడ్లకు కూడా రైతు బంధు ఇచ్చారని గుర్తుచేశారు. హైదరాబాద్ చుట్టుపక్కల 50కి.మీ పరిధిలో 70 నుంచి 80శాతం వ్యవసాయం చేయడం లేదనీ, కానీ మూడు కోట్ల ఎకరాలకు రైతుబంధు డబ్బులు చెల్లించారని విమర్శించారు. రైతుబంధు రూపంలో వేలాది కోట్లు కొల్లగొట్టారని చెప్పారు. తమ ప్రభుత్వ లక్ష్యం చివరి పేదవాడికి కూడా ప్రభుత్వ పథకాల ఫలాలు అందజేయడమేననీ, వాళ్లు ఇచ్చారు కాబట్టి మమ్మల్నీ అందరికీ ఇవ్వాలంటూ, వాళ్లనే ఆదర్శంగా తీసుకోమంటున్నారని ఎద్దేవా చేశారు.

### సిగ్గుండాలె

2019లో తాను పార్లమెంట్‌లో రైతు ఆత్మహత్యలపై అడిగిన ప్రశ్నకు 2014, 2015, 2016 సంవత్సలకు సంబంధించి, అప్పటి కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి సమాధానం ఇచ్చారంటూ ఆ వివరాలను సభలో ప్రస్తావించారు. ఆ గణాంకాల ప్రకారం పై మూడేండ్లలో తెలంగాణలో 2,888 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారనీ, ఇది రైతు ఆత్మహత్యల్లో దేశంలోనే రెండో స్థానమని వివరించారు. అంత ఘనత వహించి, రైతాంగానికి ఇంకా ఏదో చేశామని చెప్పుకోవడానికి సిగ్గుండాలని ఆక్షేపించారు. తెలంగాణ కంటే అత్యధిక జనాభా ఉన్న రాష్ట్రాల్లో కూడా ఇన్ని ఆత్మహత్యలు జరగలేదన్నారు. ఇన్ని ఘోరాలకు కారణభూతులైన బీఆర్ఎస్ పాలకులు సభలో ముక్కు నేలకు రాసి, తల దించుకుని, రాష్ట్ర రైతాంగానికి క్షమాపణలు చెప్పాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### ఏడాదిలో రూ.20వేల కోట్లు రుణమాఫీ

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలో కేవలం 27 రోజుల్లో 25,35,963 రైతులకు రూ.20,616 కోట్లు రుణమాఫీ చేశామనీ, దేశంలోని ఏ రాష్ట్రం ఈ ఘనతను సాధించలేదని స్పష్టం చేశారు. రుణమాఫీని బాధ్యతగా భావించి, రైతుల రుణం తీర్చుకున్నామని అన్నారు. దీనికి సంబంధించిన వివరాలు, గణాంకాలను సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు.

### అప్పుల కుప్ప



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను 60 ఏండ్లు పాలించిన 16 మంది ముఖ్యమంత్రులు రూ.72వేల కోట్ల అప్పులు చేశారని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. స్వరాష్ట్రం సిద్ధించాక కేవలం పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో 7.11 లక్షల కోట్లు అప్పులు చేశారని తెలిపారు. ఇలాంటి ఆర్థిక ఉగ్రవాదుల్ని ఏం చేయాలంటూ సభాపతిని ప్రశ్నించారు. ఎక్కడా లేనట్టు 11.5 శాతం అధిక వడ్డీకి రుణాలను తీసుకున్నారనీ, ప్రతినెలా రూ.6,500 కోట్లు వాటి చెల్లింపులకే సరిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

### బాధ్యత లేకుండా మాట్లాడొద్దు

ప్రజలు విశ్వసించి, పదేండ్లు అధికారాన్ని కట్టబెడ్తే, ఎలాంటి బాధ్యత లేకుండా, ఇష్టంవచ్చినట్టు మాట్లాడవద్దని సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ సభ్యులను ఉద్దేశించి అన్నారు. మూసీ రివర్ ఫ్రంట్, త్రిబుల్ ఆర్, కొడంగల్‌లో పరిశ్రమల ఏర్పాటు కోసం భూసేకరణ సహా ఏ అభివృద్ధి పని మొదలు పెడదామని ప్రయత్నించినా, కాళ్లలో కట్టె పెట్టి పడేసే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు. అధికారంలో వారు తప్ప, ఇతరులు ఎవ్వరు ఉన్నా సహించలేక, అసహనంతో రగిలిపోవడం సరికాదన్నారు. 2014లో పార్లమెంటులో కేసీఆర్ లేకున్నా, సోనియాగాంధీ తెలంగాణ బిల్లుకు ఆమోదం తెలపడంలో ప్రధాన భూమిక పాటించి, స్వరాష్ట్రాన్ని ఇచ్చారని చెప్పారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత అదే సోనియాగాంధీ కాళ్లముందు సాష్టాంగ నమస్కారాలు చేసిన విషయాలను మర్చిపోవద్దని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

### అదానీకి తిరిగిచ్చేశాం

"స్కిల్ యూనివర్సిటీ కోసం అదానీ రూ.100 కోట్లు ఇచ్చారు. దీనిపై ప్రతిపక్షం చేసిన నానాయాగీ వల్ల ఆ మొత్తాన్ని అదానీకి తిరిగి ఇచ్చేశాం. దానివల్ల రాష్ట్రానికే నష్టం. రెండు సార్లు సీఎం అయ్యి.. పదేండ్లు పాలించి, వందేండ్ల విధ్వంసం సృష్టించి, వెయ్యేండ్లకు సరిపడా సంపాది ంచుకున్నారు" అని సీఎం రేవంత్‌రెడ్డి సభలో బీఆర్ఎస్ నాయకత్వాన్ని ఉద్దేశించి అన్నారు.

# థియేటర్ వద్ద రోడ్ షో చేయలేదు

(మొదటి పేజీ తరువాయి)..

"సంధ్య థియేటర్ ఘటన బాధాకరం. నాపై చేసినవన్నీ తప్పుడు ఆరోపణలే. నేను థియేటర్ వద్ద ఎలాంటి ర్యాలీ చేయలేదు. తొక్కిసలాటలో మహిళ చనిపోయిన విషయం మరుసటి రోజు వరకూ నాకు తెలియదు. మహిళ చనిపోయిన ఘటన తెలిసి కూడా ఎలా వెళ్లిపోతాను, నాకూ పిల్లలు ఉన్నారు కదా. మరుసటి రోజు విషయం తెలిసిన తర్వాత బన్నీ వాసుకు ఫోన్ చేసి ఆసుపత్రికి వెళ్లమని చెప్పాను. నేను కూడా ఆసుపత్రికి వెళ్లాలనుకున్నా. కానీ నాపై కేసు నమోదు చేశారని బన్నీ వాసు చెప్పాడు. నా లాయర్లు కూడా వద్దని వారించగా, నేను ఆసుపత్రికి వెళ్లలేదు. ఈ ఘటనపై బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, క్షమాపణ తెలియజేస్తున్నా. ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న బాలుడు శ్రీతేజ్ త్వరగా కోలుకోవాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నా. శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నాను. థియేటర్ ఘటనలో నా వ్యక్తిత్వాన్ని కించపరిచారు. కొందరు చేసిన వ్యాఖ్యలు నన్ను ఎంతగానో బాధించాయి. పుష్ప- 2 సినిమా హిట్టయినా కూడా గత 15 రోజులుగా ఇంట్లోనే కూర్చుని బాధపడుతున్నా. నేను ఎవ్వరినీ తప్పుపట్టడం లేదు. రాష్ట్ర ప్రభుత్వంతో నేను ఎలాంటి వివాదం కోరుకోవడం లేదు. సినిమాల ద్వారా ప్రేక్షకులను అలరించడమే నా జీవిత ఆశయం. తెలుగువారి ఖ్యాతిని పెంచేందుకు సినిమాలు చేస్తున్నాను. సినిమా థియేటర్లు నాకు దేవాలయంతో సమానం. అలాంటి ఆలయంలో ఒకరు ప్రాణాలు కోల్పోతే నా కంటే ఎక్కువ బాధపడే వారుండరు. చిన్నారి శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిపై గంటగంటకు సమాచారం తెలుసుకుంటున్నా. శ్రీతేజ్ కోలుకుంటున్నాడని, ఇప్పుడిప్పుడే కదులుతున్నట్లు వైద్యుల ద్వారా తెలిసింది. ఇంత బాధాకరమైన వాతావరణంలో ఆ ఒక్క విషయం కాస్త ఊరట కలిగిస్తోంది"అని అన్నారు. "సంధ్య థియేటర్ ఘటనలో నాపై తప్పుడు, అసత్య ప్రచారం జరుగుతోంది.

రాష్ట్ర ప్రభుత్వం, రాజకీయ నేతలు, ఏ ప్రభుత్వ శాఖపై నేను నిందలు వేయడం లేదు. కానీ, తొక్కిసలాట జరిగినప్పుడు నేను తప్పుగా ప్రవర్తించానని అనేక ఆరోపణలు, ప్రచారం చేస్తున్నారు. ఇవన్నీ నన్ను ఎంతగానో బాధించాయి. సంధ్య థియేటర్ ఘటన జరిగిన తర్వాత అన్ని సినిమా



కార్యక్రమాలను రద్దు చేశాం. ఈ ఘటన విషయంలో బాధిత కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటాము. ఇక చిత్ర పరిశ్రమలో 22 ఏళ్లుగా కష్టపడి సాధించిన నమ్మకం, గౌరవం ఒక రాత్రిలో పోగొట్టారు. నాకు మానవత్వం లేదనడం సరికాదు. నా వ్యక్తిత్వంపై చేసిన ఆరోపణలన్నీ వంద శాతం అబద్ధం"అని తెలిపారు. అల్లు అర్జున్ తండ్రి అల్లు అరవింద్ మాట్లాడుతూ "థియేటర్ వద్ద జరిగిన ఘటన తర్వాత అల్లు అర్జున్ మా ఇంట్లో పార్కులో ఓ మూలన కూర్చొని ఆలోచిస్తూ బాధపడ్డాడు. పలువురు సక్సెస్ సెలబ్రేషన్స్ చేస్తామని చెబుతున్నా. ఎక్కడికీ వెళ్లడం లేదు. ఒక అభిమాని కుటుంబం ఇలా అయిపోయిందని అల్లు అర్జున్ బాధపడుతున్నాడు. మాపై అసత్య ప్రచారాలు చేస్తుంటే బాధగా ఉంది"అని అన్నారు.

# భూ భారతి కాదు.. భూ హారతి..

(మొదటి పేజీ తరువాయి)..



100 రోజుల్లో దాదాపు 35749 ఉద్యోగులు రెవెన్యూ రికార్డులను ప్రక్షాళన చేశారు. అనంతరం భూమి వివరాలను ధరణిలో ఎక్కించారు. ధరణి కన్నా ముందు చార్మినార్ కూడా రిజిస్ట్రేషన్ చేసే పరిస్థితి ఉండేది. బిఆర్ఎస్ ప్రభుత్వం ధరణితో ప్రభుత్వ భూములను కాపాడింది. ధరణి పోర్టల్ వచ్చిన తర్వాత ఒక్క గుంట ప్రభుత్వ భూమి కూడా అన్యక్రాంతం కాలేదు. భూ రిజిస్ట్రేషన్ల వ్యవస్థను బిఆర్ఎస్ సర్కార్ ప్రజలకు చేరువ చేసింది. రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ఒకేసారి చేయడం వల్ల పని 42 నిమిషాల్లో పూర్తయ్యేది. భూరికార్డుల సరిగ్గా ఉండడం వల్ల భూములు రేట్లు పెరిగి, రాష్ట్ర సంపద పెరిగింది. మ్యాన్యువల్ పహాణీల వల్ల పలు వివాదాలు ఏర్పడేవి. ధరణి పోర్టల్ ఆ సమస్యను తీర్చింది. భూరికార్డులు, యాజమానుల పేర్లు స్పష్టంగా ఉండడం వల్ల రైతులకు రైతు బంధు అందింది. దాదాపు 66 లక్షల మందికి రైతులకు రైతు బంధు అందించాం. గతంలో పంట రుణాలు వచ్చేవి కావు. ధరణి వచ్చిన తర్వాత బ్యాంకులు పంటలకు లోన్స్ ఇవ్వడం మొదలుపెట్టాయి. తద్వారా ప్రైవేటు వడ్డీ వ్యాపారుల నుంచి రైతులు విముక్తి కల్పించాం. ధరణి పోర్టల్ ముందు లక్షలాది మంది ప్రజలు, రైతులు ఇబ్బందులకు గురయ్యారు. భూదాన్, అటవీ, ప్రభుత్వం భూములు అన్యక్రాంతం కాకుండా ఉండేందుకు వాటిని పార్ట్ బీలో చేర్చాం. ఎంజాయ్‌మెంట్ సర్వే చేయిస్తామని ప్రభుత్వం చెబుతోంది. పల్లెలు ప్రశాంతంగా ఉండాలంటే ఎంజాయ్ మెంట్ సర్వే తేనెతుట్టెను కదిలించొద్దు. మళ్లీ 32 కాలమ్‌లతో పహాణీలను రాయడం మొదలుపెడితే మళ్లీ పాత వ్యవస్థ వస్తుంది. రైతుల మధ్య వివాదాలు తలెత్తి కేసుల భారం, ఆర్థిక భారం అవుతుంది. ఒకే సారి కాకుండా దశల వారీగా రీసర్వే చేయాలి. ఎవరూ ట్యాంపర్ చేయడానికి వీలు లేకుండా పాస్ బుక్‌లు ఉన్నాకా భూధార్ కార్డు అవసర ఏంటి ? ఖాతా నెంబరు ఉన్న తర్వాత భూదార్ నెంబరు ఎందుకన్నది ప్రజల్లో అనుమానాలు కలుగుతున్నాయి. ప్రజలను అయోమయానికి గురిచేస్తున్న ప్రభుత్వం ఇప్పటికైనా నిజాలు చెప్పాలన్నారు. హైదరాబాద్ చుట్టుముట్టున్న ఆబాదీ భూములపై కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దల కన్ను పడిందని ప్రచారంలో ఉ ంది. భూభార తి వల్ల తప్పు జరిగితే ప్రభుత్వ ఉద్యోగులకు శిక్ష వేస్తామని భయపెట్టడం సరికాదు. భూభారతిలో కౌలుదారులు, అనుభవదారుల కాలమ్ పెట్టే ఆలోచనపై వెనక్కి తగ్గాలి. కౌలుదారులను వేరే విధంగా ఆదుకోవాలి' అని ఎంఎల్‌సి కవిత అన్నారు.